ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 30, మే 2026 16 పేజీలు



# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

16వ పేజీలో...

# రాష్ట్ర వ్యాప్తంగా ఏఎంసీలకు చెల్లించాల్సింది.. రూ.280 కోట్లు

## ఏఎంసీలకు వసూళ్లు కోట్లలో ఆదాయం



2వ పేజీలో...

- చైర్మన్లగౌరవ వేతనాలు తొమ్మిది నెలల నుండి చెల్లింపులు నిల్
- అంధకారంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు

**సత్తుపల్లి, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల పక్షపాతిగా రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయం మార్కెట్ కమిటీలకు రాష్ట్రవ్యాప్తంగా 208 కమిటీలకు మెయింటినెన్స్, జీతాలు, అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, తదితర ఖర్చులు కింద రూ 280 కోట్ల రూపాయలుచెల్లించాల్సి నవి 9 నెలలగా ఎదురు చూడాల్సి వస్తుందని రైతులు, రైతు సంఘాలు నాయకులు ఆరోపిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు ప్రభుత్వం ఆధ్వర్యంలో 208 కొనసాగుతున్నప్పటికీ ఈ మార్కెట్ కమిటీలు రైతులు పండిస్తున్నటువంటి వివిధ రకాల వరి, మొక్కజొన్న, మిర్చి, తదితర పంటల మీద ఒక శాతం సెస్ రూపేనా ఏడాదికి ఒక్కో మార్కెట్ కమిటీ నుండి దాదాపు రెండు కోట్ల నుంచి నాలుగు కోట్ల రూపాయల పైగా వసూళ్ల చేస్తూ వసూలైన






2వ పేజీలో...

# అటవీ శాఖలో మహిళా ఉద్యోగులను వేధిస్తున్నట్లు ఆరోపణలు

## విచారణకు డిమాండ్

**కొత్తగూడెం, మే 29 ప్రభాతవార్త**

కొత్తగూడెం అటవీ శాఖలో ఓ ఉన్నతాధికారి మహిళా సిబ్బందితో అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని, పని ప్రదేశంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... సదరు అధికారి వేధింపులు భరించలేక కొంతమంది మహిళా ఉద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారు. ఓ మహిళా ఉద్యోగి తీవ్ర ఒత్తిడికి లోనై ఆసుపత్రి పాలయ్యారని, ప్రస్తుతం కోలుకుంటున్నారని సిబ్బంది చెబుతున్నారు. ఈ విషయమై బాధితులు జిల్లా అటవీ అధికారిని కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అనంతరం కొంతమంది మహిళా సిబ్బందిని వేరే చోటికి బదిలీ చేసినట్లు తెలిసింది. అయితే సదరు అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆరోపణలపై జిల్లా అటవీ అధికారిని వివరణ కోరగా.. "తన దృష్టికి అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఉద్యోగుల బదిలీలు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని"

- పాఠ్యాంశాల్లో ఏఐ విధానం
- రంగుల్లో పాఠ్యపుస్తకాల ముద్రణ
- కొత్తగా క్యూఆర్ కోడ్ లు
- పార్కింగ్ ఉంటేనే కళాశాలలకు అనుమతులు
- ఈనెల 31 లోపు అనుమతులు పూర్తి చేసుకోవాలి



# ఇంటర్ సిలబస్ మార్పు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త, నడిగూడెం**

వేసవి సెలవుల అనంతరం కొత్త జూనియర్ కళాశాలలు జూన్ 1న పున ప్రారంభం కానున్నాయి. 2026, 27 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, ప్రభుత్వము వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతుంది. ఇంటర్ సిలబస్ మార్పుకు ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. పాఠ్యాంశాలలో గుణాత్మక మార్పులు తెచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. కవర్ పేజీలో మార్పులు చేస్తున్నారు. మల్టీ కలర్ తో అందించడం కొత్త విద్యా సంవత్సరంలో ఉంటుందని ఇంటర్ బోర్డు అధికారులు వెల్లడించారు. విద్యార్థి బోధనకు వీలుగా క్యూఆర్ కోడ్ ప్రవేశపెడుతున్నారు. ప్రతి సబ్జెక్టులో పాఠ్యాంశాలను మారుస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రస్తుత అవసరాలు గుర్తించి పాఠ్యాంశాల్లో చేర్చారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి జరిగేలా మార్పులు చేసినట్లు ఇంటర్ బోర్డు అధికారులు పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టుల్లో అంతర్గత మార్కులు 20 కేటాయించారు. ప్రాజెక్టు వర్క్ ప్రకారం ఈ మార్కులు వేస్తారు. తెలుగు పాఠ్యపుస్తకంలో తెలంగాణ సంస్కృతి, స్థానిక సాంప్రదాయాలతో పాఠ్యాంశాలు పొందుపరిచారు. స్థానిక కళలు, ముఖ్యమైన తెలుగు పరిచయం ఉంటుంది. ప్రాజెక్టు ప్రామాణికంగా బోధన విధానంతో పాటు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని



2వ పేజీలో...

## రాష్ట్రవ్యాప్తంగా ఏ,ఎం,సీ,లకు చెల్లించాల్సిన రూ 280 కోట్లు

### మొదటి పేజీ తరువాయి..

డబ్బులు ప్రభుత్వానికి ప్రతిరోజు ట్రెజరీ రూపేనా చెల్లిస్తూ ఉంటారు. ప్రతిరోజు రాత్రి పగలు అనే భేదం లేకుండా సిబ్బంది ,సెక్యూరిటీ గార్డ్స్ , వ్యవసాయ ఉత్పత్తుల రవాణా చేస్తున్న వాహనాల నుంచి లక్ష నుంచి దాదాపు రెండు లక్షల వరకు సెస్ రుపేనావసూలలో కనీసం ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ అనుమతి లేనిదే ఖర్చు చేయటానికి కూడా వీల్లేదు.విద్యుత్తు,నీటి సరఫరా ఏఎంసీలకు బంద్...రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీలు, కార్యాలయాలకు రైతుల పంటల నుంచి ఒక శాతం సెస్ రూపేణ కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు తప్ప కార్యాలయాలకు మెయింటినెన్స్, విద్యుత్ బిల్లులు, సెక్యూరిటీ ల జీతాలు, చెక్పోస్టుల అద్దెలు, నీటి కనెక్షన్స్ తదితర వాటికి తొమ్మిది నెలల నుంచి చెల్లించాల్సిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోయేటప్పుడికి విద్యుత్ సరఫరాను, నీటి కనెక్షన్ ను, ఏఎంసి కమిటీలకు నిలుపుదల చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రతి మార్కెట్ కమిటీ ఏడాదికి దాదాపు రెండు కోట్ల నుంచి పైచిలుకు రైతుల వ్యవసాయ ఉత్పత్తుల నుంచి ఒక శాతం చెస్ రూపేనా వసూలు చేస్తున్నప్పటికీ మార్కెట్కమిటీకార్యాలయాలకు మెయింటినెన్స్, అద్దె లు, విద్యుత్ బకాయిలు, చెల్లించడంలో ప్రభుత్వం విఫలంమవుతుందని రైతు లు, రైతు సంఘాలు నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీలుగా కొనసాగుతున్న రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఇలా కానాలో నీ సత్తుపల్లి, దమ్మపేట, అశ్వరావుపేట, కల్లూరు, మార్కెట్ కమిటీల ద్వారా ప్రభుత్వానికి ఏట కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ ఈ మార్కెట్ కమిటీలుకు కూడా గత తొమ్మిది నెలలుగా రావలసిన బకాయిలు, చైర్మన్ల గౌరవ వేతనాలు పెండింగ్లోనే ఉండటం గమనార్హం.9 నెలలగా చైర్మన్ ల కందని గౌరవ వేతనం... ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 150 మంది కి పైగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లను నియమించింది. వీరికి గ్రేడ్ల వారీగా నెలవారిగౌరవ వేతనం ప్రభుత్వం కేటాయించింది. సెలక్షన్ గ్రేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు నెలకు రూ 25,000లు గౌరవ వేతనం, స్పెషల్ గ్రేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ కు రూ20,000 లు, గ్రేడ్ వన్ గ్రేడ్ టు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు రూ 15 వేల రూపాయలు చొప్పున కేటాయించింది. గౌరవప్రదమైన పదవుల్లో ఉన్న ఈ చైర్మన్ లకు గత తొమ్మిది నెలల నుంచి ప్రభుత్వం కేటాయించిన గౌరవ వేతనం చెల్లించకపోయేటప్పటికి చైర్మన్లు అధికార, అనధికార,ప్రతి సమావేశాలకు వాహనాల ద్వారా వెళ్లటానికి నాన అవస్థలు పడుతున్నారు. ఇన్ని నెలలుగా చైర్మన్ లకు రావాల్సి న గౌరవ వేతనం రాపోయేటప్పుడికి సొంతగా జేబులోనుంచి ఖర్చులు పెట్టుకోవాల్సి న పరిస్థితి నెలకొందని పలువురు ఏఎంసీ చైర్మన్లు ప్రభాతవార్త ముందు వాపోయారు. రైతులు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీలకు, మార్కెట్ కమిటీ చైర్మన్ ల గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేయాలని, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను రైతులు, రైతు సంఘాల, నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తొమ్మిది నెలల గా మార్కెట్ కమిటీలకు రావలసిన బకాయలు చెల్లించకపోతే మార్కెట్ కమిటీలు అంధకారంలో పడే పరిస్థితి నెలకొందని రైతు సంఘాలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఇంటర్ సిలబస్ మార్పు

### మొదటి పేజీ తరువాయి..

మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించారు. గణితం సబ్జెక్టులో ప్రముఖ గణిత శాస్త్రవేత్తల పరిచయం క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ కంటెంట్ లభించే ఏర్పాటు చేశారు. భౌతిక శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను తీసుకువచ్చారు. ఏఐ ఫిజిక్స్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ద్వారా తాజా అడ్వాన్స్డ టెక్నాలజీ సైన్స్ లో సరికొత్త అవగాహనకు తెరలేపారు. ఏఐతోపాటు రోబోటిక్స్, రెన్యువ బుల్ ఎనర్జీ, స్పేస్ సైన్స్, కమ్యూనికేషన్ టెక్నాలజీని పాఠ్యాంశాలుగా ప్రవేశపెడుతున్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 15 మార్కులతో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రయోగశాలల స్థాయిలో బోధన చేస్తారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకు ప్రథమ సంవత్సరంలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. వృక్ష, జంతు శాస్త్రాలలో పలు పాఠాలను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రూపొందించారు. అన్ని సబ్జెక్టులలో సిలబస్ మారుస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆర్ట్స్ గ్రూపుల పాఠ్యపుస్తకాలను రంగుల్లో ముద్రించారు. ఇంతవరకు సైన్స్ గురించి పుస్తకాలను వివిధ రంగుల్లో, ఆర్ట్స్ పుస్తకాలను నలుపు, తెలుపు రంగుల్లో ముద్రించేవారు. దీంతో ఆర్ట్స్ పుస్తకాలలో గ్రాఫులు, చిత్రాలు సరిగా కనిపించలేదు. వాటిని కూడా రంగుల్లో ముద్రించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఇంటర్ బోర్డు ఇచ్చిన సిలబస్ ఆధారంగా తెలుగు అకాడమీ కామర్స్, అకౌంటెన్సు, ఇంగ్లీష్, అర్థశాస్త్రం పాఠ్యపుస్తకాలను రంగుల్లో ముద్రించింది. అన్ని సబ్జెక్టుల్లో తెచ్చిన మార్పులకు సంబంధించి ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారు. తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ భాషా పుస్తకాల్లో తెలంగాణకు సంబంధించిన సమాచారాన్ని అదనంగా చేర్చారు. గణితంలో ప్రముఖ భారతీయ గణితశాస్త్రజ్ఞులను పరిచయం చేస్తూ సిలబస్ రూపొందించారు. చరిత్ర, రాజనీతి శాస్త్రంలో వినూత్న ఆలోచనలు కల్పించే అంశాలను పొందుపరిచారు. భౌతిక శాస్త్రంలో కాన్సెప్ట్ మ్యాప్స్ చేర్చారు. ప్రాక్టికల్ సంఖ్యను 10 కి తగ్గించి వాటిలో కొత్తవి ప్రవేశపెట్టారు. రసాయన శాస్త్రంలో మైండ్ మ్యాప్ లను ప్రవేశపెట్టారు. ప్రతి అంశంపై క్లుప్తంగా ఆయా శాస్త్రవేత్తల కొత్త భావనలను వివరించారు. వృక్షశాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్తల చిత్రాలను ముద్రించారు. ఎన్సీ ఈఆర్టీ సిలబస్ ను అనుసరించారు. జంతు శాస్త్రంలో ఆయా అంశాల మధ్య అనుసంధాన్ని పెంచారు. ప్రతి పుస్తకంలో క్యూఆర్ కోడ్ ముద్రించారు. దాన్ని స్కాన్ చేసి మరింత సమాచారాన్ని తెలుసుకో వచ్చు. మీకు తెలుసా పేరిట బాక్సులను ముద్రించారు. కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కొత్త సిలబస్ తో పాఠ్యపుస్తకాలు అందజేయనున్నారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు అన్ని రకాల చర్యలను తీసుకుంటు న్నారు. ఇది ఇలా ఉండగా ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉండడంతోపాటు పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తారు. కనీసం పార్కింగ్ స్థలం ఉండదు. ఈ విధమైన విద్యాసంస్థలపై ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఫోకస్ పెట్టారు. పార్కింగ్ స్థలం ఉంటేనే ఆఫిలియేషన్ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం అనుమతులు ఇచ్చిన వారికి మూడు నెలల సమయం ఇవ్వాలని మిగిలిన వారికి నోటీసులు జారీ చేయాలని ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. జూన్ 1 నుండి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న ఈ నిబంధన తప్పనిసరిగా అమలు చేయాలని బోర్డు యోచిస్తుంది. రాష్ట్రంలో 1400 వరకు ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. జూన్ 1న కళాశాలలు పున ప్రారంభం కానున్న ఈనెల 31 లోపు అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, సంక్షేమ గురుకులాలు సైతం అనుమతులు తీసుకోవాలి. భవనాల పటిష్టత, ట్రాఫిక్, శానిటేషన్, అగ్నిమాపక శాఖ తదితర ధ్రువపత్రాలను అందజేసిన అనంతరం కళాశాలలకు అనుమతులు ఇస్తారు. ఈనెల 31 లోపు అనుమతులన్నీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. కాగా కొత్త విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని, అల్పాహారాన్ని విద్యార్థులకు అందజేయనున్నారు. వారంలో మూడు రోజులపాటు రాగి జావా కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. మూడు రోజులపాటు పాలు కూడా అందజేయనున్నారు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మొదటి విడత అడ్మిషన్స్ ప్రక్రియ జూన్ 30న పూర్తికానుంది.

## అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న లాడ్జి నిర్వాహకుడు అరెస్ట్

### హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

*మే 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న అన్నపూర్ణ లాడ్జి నిర్వాహకుడు నాజర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతు న్నాడని సమాచారం లభించింద అని, అతడు కొంతమంది మహిళలను తన పరిచయంలో ఉంచుకొని, వారిని హన్మకొండ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిలబెట్టి, అక్కడికి వచ్చే వ్యక్తులను ఆకర్షించేలా చేస్తున్నాడు అని అన్నారు. ఈ విధంగా ఆకర్షితులైన వ్యక్తులను తన లాడ్జికి తీసుకువచ్చి, వారి మధ్య డబ్బుల విషయమై ముందుగా ఒప్పందం జరిపించేవాడు. అనంతరం లాడ్జిలో గదులు ఇచ్చి, అనైతిక కార్యకలాపాలకు అనుమతిస్తున్నాడు. తరువాత, కస్టమర్ నుండి పెద్ద మొత్తం డబ్బును తీసుకొని, అందులో కొంత భాగం మహిళలకు ఇచ్చి, మిగతా మొత్తాన్ని తన వద్దే ఉంచుకుంటున్నాడు. ఈ విధంగా నాజర్ తన లాడ్జిని ఒక అక్రమ బ్రోతల్‌గా నడుపుతూ, ప్రజా నైతికతకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు కేంద్రంగా మార్చినట్లు సమాచారం అందడంతో అతడిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు మచ్చ శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ హనుమకొండ బస్ స్టాండ్ ప్రాంతంలోని ఇతర లాడ్జి నిర్వాహకులు తమ లాడ్జిలను అనైతిక కార్యకలాపాలకు వేదికగా ఉపయోగిస్తే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. లాడ్జి లలో బస చేసే వ్యక్తుల పూర్తి వివరాలు నమోదు చేయడం, సరైన గుర్తింపు పత్రాలు తీసుకోవడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి బాధ్యతలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

## అటవీ శాఖలో మహిళా ఉద్యోగుల వేధింపుల ఆరోపణలు

### మొదటి పేజీ తరువాయి..

తెలిపారు. "ఎవరికైనా సమస్య ఉంటే తనను నేరుగా కలవాలని, న్యాయం చేస్తామని" ఆయన పేర్కొన్నారు. అటవీ శాఖలో పని వాతావరణంపై వస్తున్న ఆరోపణలపై పారదర్శక విచారణ జరిపించాలని, మహిళా ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

## మంత్రిని కలిసిన పంచాయతి ఉద్యోగులు



*గూడూరు, మే 29, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామపంచాయతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్ల సమస్యలపై మంత్రితో చర్చించినట్లు కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు బాషబోయిన అయిలయ్య తెలిపారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లకు జిఓ నం.51 నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతినెల 1న వేతనాలు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతి ఉద్యోగులకు ప్రతి నెల 1ననే వేతనాలు చెల్లించాలని సిఎం జారీ చేసిన ఆదేశాల పట్ల తమ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. కాగా కారోబార్ల సంఘం చేసిన వనితి మేరకు మంత్రి సానుకూలంగా స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అయిలయ్య తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ ప్రతినిధులు పిల్లి రవి, శ్రీధర్, సురేందర్, నాగరాజు, కట్టయ్య, నర్సయ్య ఉన్నారని తెలిపారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*గూడూరు, మే 29, ప్రభాతవార్త*

రైతుల నుండి నేరుగా ధాన్యం, మక్కలు కొన్న ప్రభుత్వం అంతే వేగంతో రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో జమచేస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు పార్టీ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈమేరకు మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏపూరు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సతీష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమం కొరకు కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారన్నారు. దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని, వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరు పట్ల కూడా హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, రామన్న, మధు, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణి

*గూడూరు, మే 29, ప్రభాతవార్త*

మండలంలోని రాములుతండాకు చెందిన తేజావత్ నరేష్‌కు మంజూరైన సిఎం సహాయనిధి ఆర్థిక సహాయ చెక్కును మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ శుక్రవారం ఆయనకు అందజేసారు. మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ సహకారంతో సిఎం సహాయనిధి నుండి నరేష్‌కు రూ. 48.50 వేల ఆర్థికసహాయం మంజూరు చేయించడం జరిగిందని రమేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివకృష్ణ, రాములుతండా వాసులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గింజల నరసింహారెడ్డి

**అభినందించిన టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ఎన్నికల్లో విజయ సాధనే లక్ష్యంగా కృషి చేస్తా**

**గింజల నరసింహారెడ్డి స్పష్టీకరణ**

*కామేపల్లి, మే 29 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శుక్రవారం నియమితులయ్యారు. ఈమేరకు టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ టి.కుమార్ రావునియామకపు ఉత్తర్వుల ను జారీ చేశారు. దీంతో



నర్సింహారెడ్డిని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కా ర్యదర్శిగా గింజల నరసింహారెడ్డి నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల వాసులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు గింజల నరసింహా రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షులు టి.కుమార్ రావు, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా లో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు, ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి చైతన్య పరచడం జరుగుతుందన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహక రించాలని నరసింహారెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# మహిళల అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

**ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్య బిల్డింగ్ నిర్మాణం ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*కామేపల్లి, మే 29 (ప్రభాతవార్త):*

మహిళల అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామం లో శుక్రవా రం గ్రామ సమాఖ్య బిల్డింగ్ నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వివోఏ బిల్డింగులు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి ప్రభుత్వానికి ఎల్ల ప్పుడూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రవికుమార్, ఏపీఎం వెంకట రామారావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు జరపల పుల్ సింగ్, హట్కర్ శంకర్, జరపల భీముడు, రవీందర్, ఎల్లమద్ది నరసింహారావు, పంచాయతీ సిబ్బందిజర్పుల హేమ్లా, జర్పుల తిలక్, గ్రామస్తులు, మహిళలు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బకు వ్యక్తి మృతి మొరంపల్లి బంజరలో విషాదం

## కుటుంబంలో తీవ్ర విషాదం

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన యారం సుబ్బారెడ్డి (46) గురువారం రాత్రి వడదెబ్బతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సుబ్బారెడ్డి గురువారం సెంట్రింగ్, పనుల నిమిత్తం, జామాయిల్ తోట పరిశీలన నిమిత్తం బయటకు వెళ్లారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించి రాత్రి 8 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతునికి భార్య జ్యోతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుబ్బారెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ప్రస్తుతం ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, నీరు ఎక్కువగా తాగాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తలతిరగడం, వాంతులు, నీరసంగా ఉంటే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని తెలిపారు.

# జోగ్గూడెం లో నూతనంగా ఎన్నికైన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, మే 29 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగ్గూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్, నరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతు గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు, జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్, బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ, మాళోత్ కుమార్, జరపల వినాయకుడు, భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డ లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య, పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల పుల్ సింగ్, భూక్య లక్ష్మణ్, మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో వ్యక్తి మృతి...

*మధిర మే 29 (ప్రభాతవా*

వడదెబ్బకు గురై వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన మధిర మండల పరిధిలోని మాటూరుపేటలో జరిగింది. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కటారు పెద్దవెంకటేశ్వర్లు(58) ప్రతిరోజు లాగానే రెండు రోజుల క్రితం సుబాబుల తోట లోని పొలానికి కాపలాకి వెళ్లగా, వడదెబ్బకు గురై మధ్యాహ్నం వాంతులు కావడం, ఒళ్లంతా చెమటలు పట్టి అక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు



హుటాహుటిన మధిర ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు స్పృహ కోల్పోయి ఉన్నాడని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ ఆయన గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.




# పేరుకే ఆర్ఎంపి.. వైద్యం మాత్రం ఎంబీబీఎస్ స్థాయిలో..!

**ఇంజక్షన్ వికటించి బాలుడి పరిస్థితి విషమం.**

**అధికారులను మేనేజ్ చేశాం" అంటూ మధ్యవర్తుల దర్జా వ్యాఖ్యలు.**

**బాధిత కుటుంబం ఆవేదన.. గ్రామస్తుల్లో ఆగ్రహం.**

*పాల్వంచ ,మే 29,(ప్రభాత వార్త):*

ఉల్వనూరు పరిధిలో ఎనిమిదేళ్ల బాలుడికి ఇచ్చిన ఇంజక్షన్ వికటించి సెప్టిక్ ఏర్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ప్రస్తుతం బాలుడు ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతుండగా, ఘటనకు సంబంధించి



కొందరు వ్యక్తులు "అధికారులను మేనేజ్ చేశాం" అంటూ బహిరంగంగా మాట్లాడుతున్నారన్న ఆరోపణలు గ్రామంలో ఆగ్రహానికి దారితీశాయి. గ్రామస్తుల కథనం ప్రకారం, వైద్య అర్హతలపై అనుమానాలు ఉన్న వ్యక్తి చికిత్స పేరుతో బాలుడికి ఇంజక్షన్ ఇవ్వగా, అనంతరం బాలుడి ఆరోగ్యం విషమించినట్లు తెలుస్తోంది. పరిస్థితి మరింత దిగజారడంతో కుటుంబ సభ్యులు బాలుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, "జిల్లా అధికారుల వరకు పరిచయాలు ఉన్నాయి.. వ్యవహారం నేనే సెట్ చేశా" అంటూ ఓ వ్యక్తి మధ్యవర్తిగా తిరుగుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం కన్నీళ్లు పెడుతుంటే, కొందరు మాత్రం డబ్బు, ఒత్తిళ్లతో వ్యవహారాన్ని మూసివేయాలని చూస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. బాలుడి ప్రాణాల కంటే పరిచయాలే పెద్దవా..?", "తప్పు చేసిన వారిని కాపాడేందుకే ఈ మేనేజ్ రాజకీయాలా..?" అంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే "అధికారులను మేనేజ్ చేశాం" అంటూ మాట్లాడుతున్న వారిపైనా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన ఉల్వనూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న నేపథ్యంలో జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాండురంగాపురం జామాయిల్ తోటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.

*పాల్వంచ,మే 29,(ప్రభాత వార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామ పరిధిలో ఉన్న జామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో పాల్వంచ రూరల్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి ఏడు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు, నగదు రూ. 26,040 స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పేకాట ఆడుతున్న వారిలో బట్టు బాలు, గంజి సీనయ్య, కోరమట్టు సోములు, రేకులగడ్డ వెంకటేశ్వర్లు, పెనుబోయిన వెంకటేశ్వర్లు, పులిగజ్జ మల్లికార్జున్, దేశబోయిన రామారావు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వారిపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేసినట్లు పాల్వంచ రూరల్ స్టేషన్ ఎస్ఐ బి.సురేష్ తెలిపారు.

## పినరయి విజయన్‌పై ఈడి దాడి అప్రజాస్వామికం

**- మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీ  నగరం ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారత దేశంలో జరుగుతున్న ఈ డి దాడులకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పై జరిగిన ఈడి దాడిని తీవ్రంగా ఖండించారు మోడీ చేతిలో ఈడి కీలుబొమ్మలాగా పనిచేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు కేరళ రాష్ట్రంలో మచ్చలేని ముఖ్యమంత్రిగా రెండుసార్లు పది సంవత్సరాల పాటు పరిపాలన చేసిన వినరై విజయన్ పై దాడి చేయడం అప్రజాస్వామికమని హెచ్చరిక చేశారు విజయన్ ఇంట్లో సోదాలు నిర్వహించి తన కూతురు ఇంట్లో ఈడి సోదాలు నిర్వహించారు అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు దొరకక తోక ముడుచుకొని సంతకాలు పెట్టి బయటకు వచ్చారని ఎద్దేవా చేశారు నరేంద్ర మోడీ ఏది చెప్తే అదే చేసే విధంగా చేస్తున్న పనులు మానుకోవాలని ఈడిని హెచ్చరిక చేశారు విజయన్ సిపిఎం ప్రభుత్వంలో కరోనా టైం లో ఆ రాష్ట్రంలో అరికట్టడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా అక్కడున్న వైద్య అధికారులను పంపే విధంగా ప్రయత్నం చేసిన మాజీ ముఖ్యమంత్రి పైన ఇడి దాడి చేయడం అనేది సరికాదని ముఖ్యంగా కమ్యూనిస్టులు పైన ప్రతిపక్ష పార్టీల పైన మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ఈడీ దాడులు నిర్వహించి భయప్రాంతాలు గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇటువంటి దాడులకు భయపడేది లేదని కమ్యూనిస్టులు బలంగా ఉన్నా లేకున్నా ప్రజా పోరాటాలకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది ఎర్రజెండా పార్టీలేనని ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈడి అధికారులు కళ్ళు తెరిచి దాడులు మానుకోవాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ, మర్మం చంద్రయ్య చిలకమ్మ సరియం కోటేశ్వరరావు శ్రీనుబాబు, రాజమ్మ సమ్మక్క కొమరం చంటి కృష్ణ సాయి రెడ్డి, ఎండి బేగ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి కాక కృష్ణ లింగరాజు తాతారావు కల్లూరి వీరభద్రం శ్రీను పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు




## వీల్ చైర్ వితరణ



**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణానికి చెందిన పిలక ధనలక్ష్మి  కి షుగర్ వ్యాధి కారణంగా కుడికాలు మోకాలు కింది భాగం వరకు తీసివేయటం జరిగింది. ప్రస్తుతం ఉన్న వీల్ చైర్ పాతది కావడంతో తిరగడానికి ఇబ్బందులు పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ప్రముఖ వస్త్ర వ్యాపారి నీలి దేవి ప్రసాద్ వీల్ చైర్ ను శుక్రవారం దేవస్థానం అధికారుల ద్వారా ఆమెకు తన స్నేహితులైన సాయిబాబా అలయ కమిటీ కోశాధికారి గొర్ల వెంకటేశ్వర్లరావు, సమాజ సేవకుడు కడాలి నాగరాజు ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్, సూపరింటెండెంట్ లు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబా చేతుల మీదుగా ధనలక్ష్మి  కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిలకా రాము తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ల శివరావు స్ఫూర్తితో ఉద్యమించాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండలం లక్ష్మీ  నగరం గ్రామం వద్ద సిపిఎం పార్టీ నాయకుడు గుడ్ల శివరావు 14వ వర్ధంతి సభ యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది ఈ సభలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ 1986 లో సిపిఎం పార్టీ సభ్యుడిగా చేరినప్పటి నుండి గుడ్ల శివరావు అనేక ఉద్యమాలు వ్యవసాయ కార్మికుల ఐక్యం చేసి కూలి పోరాటాలు పోడు భూమి పోరాటంలో ముందుండి పనిచేసిన మహా నాయకుడు అని గుర్తు చేశారు ముఖ్యంగా యలమంచి సీతారామయ్య అడుగుజాడల్లో వారి కుడి భుజంగా పనిచేసిన గొప్ప నాయకుడు శివరావు అని అన్నారు నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి పనిచేసేవాడని ఎర్రజెండా అంటే ఆయనకు ఎక్కడ లేని ప్రేమ ఉండేదని పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరిచే విధంగా అనేక గ్రామాల్లో శాఖలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు ముఖ్యంగా శివరావు మృతి చెందిన రోజు కూడా భూ సమస్య మీద మానుగట్ట గ్రామంలో వెళ్లి మే 29న 2012లో విపరీతంగా ఎండలు ఉండటం వలన వడదెబ్బ తగిలి చనిపోవడం జరిగిందనీ అటువంటి నాయకుడు ఈరోజు లేకపోవడం వలన వారి కుటుంబానికే కాదు పార్టీ కూడా తీరని లోటుగా ఉందని ఈ సందర్భంగా రవికుమార్ గుర్తు చేశారు రానున్న రోజుల్లో గుడ్ల శివరావు స్ఫూర్తితో ఉద్యమించాలని గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు సరియం కోటేశ్వరరావు కొమరం చంటి మర్మం సమ్మక్క మహమ్మద్ బేగ్ కాక కృష్ణ గుడ్ల సాయి రెడ్డి పూనం శోభ రాణి స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ కొర్స లింగరాజు స్థానిక ఉప సర్పంచ్ కొమరం రాజమ్మ బైరెడ్డి సతీష్ శాఖ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి గుడ్ల తాతారావు కల్లూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ తెల్లం ధర్మయ్య,కొర్స రామచిట్టి షేక్ అహ్మద్ హుస్సేన్ ఉబ్బా చిన్నారావు నాగరాజు అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**- తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 29:**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోల్ , డీజిల్, గ్యాస్ తో పాటు నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడే విధంగా పలు విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర సరుకులు, బస్ ఛార్జీలు, రైల్వే చార్జీలు, విమానా చార్జీలు, ఆరోగ్యానికి సంబంధించిన మందులు, కిరాణా, వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలను పెంచుతూ అన్ని వర్గాల ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవనాన్ని ఇబ్బందులకు గురి చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు, వీరభద్రం, జమలయ్య, సుందర్,షైదా, వెంకటేశ్వర్లు, కృష్ణ, శేఖర్, దశరథ్, కోట్యా, సతీష్, నవీన్, సిద్దిక్, బిక్షమయ్య పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి సన్నిధిలో భగవద్గీత పారాయణం



**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**
దక్షి  ణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ జై శ్రీ కృష్ణా బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో కె.వి.వి. గంగా భవాని, జి. సుజాత, జె. అనంత లక్ష్మి  , యు. ఉదయ్ శ్రీ, ఏ. హారిక, జ్యోషిత, రేవతి, పల్లవి, కృష్ణ కుమారి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. వీరు వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలానికి విచ్చేసి స్వామివారి సన్నిధిలో గీతా పారాయణం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.భగవద్గీత పారాయణం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందని, ఇటువంటి కార్యక్రమాలు యువతకు సనాతన ధర్మ విలువలను చేరవేస్తాయని పాల్గొన్న భక్తులు తెలిపారు.

## పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**- గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్**




**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 29:** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం 7వ మండల మహాసభ పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, పద్దం సుగుణ సంయుక్త అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల ప్రారంభ సూచికగా సంఘం జెండాను సీనియర్ నాయకులు కొడెం బక్కులు ఆవిష్కరించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దోపిడీకి వ్యతిరేకంగా, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాల చరిత్రను స్మరించుకున్నారు.1936వ సంవత్సరంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారని, ఆ స్ఫూర్తితో పోరాటాల పురిటిగడ్డ అయిన జూలూరుపాడులో అమరజీవి కాసాని అయిలయ్య సంఘాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. ఆనాడే కూలి సంఘం ఆధ్వర్యంలో జీతగాళ్ల సంఘాన్ని ఏర్పాటు చేసి దోపిడీపై రాజీలేని పోరాటం చేశారన్నారు. సాగు భూములు పేదలందరికీ దక్కాలనే లక్ష్యంతో నిరంతరం భూ పోరాటాలు నడిపిన ఘనత తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘానిదేనని స్పష్టం చేశారు. అనంతరం మహాసభల ముగింపు సందర్భంగా జూలూరుపాడు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా యాసా నరేష్, కార్యదర్శిగా రాచబంటి కోటేశ్వరరావు, మండల మహిళా కన్వీనర్‌గా పద్దం సుగుణ ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మహాసభలో కమిటీ సభ్యులు పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, ఇల్లంగి సీతారాములు, తొలెం సరస్వతి, గుగులోత్ నర్సింహారావు, తాటి కృష్ణవేణి, బానోతు కృష్ణ, ఊడల వెంకటేశ్వర్లు, తాటి ఇందిర, వేముల ఉపేందర్, ఎలగల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఐకేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత...!

**ఏపీయం అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపిస్తూ గ్రామ దీపికలు**

**ఐకెపి కార్యాలయం గేట్ వద్ద ధర్నా**

*నేలకొండపల్లి, మే 29 (ప్రభాతవార్త):*

ఐకెపి ఏపీఎం అసభ్య పదజాలంతో గ్రామదీపికలను దూషించారని ఆరోపిస్తూ గ్రామ దీపికలు శుక్రవారం నెలకొండపల్లి లోని ఐకెపి కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన నిర్వహించారు. అరుపులు, కేకలతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ దీపికలు నిరవదిక సమ్మె చేస్తున్న



వారి గురించి స్థానిక ఐకెపి ఏపీయం కె.సురేందర్ కార్యాలయంలో గ్రామ దీపికల గురించి అసభ్యంగా మాట్లాడారని గ్రామదీపికలకు సమాచారం అందింది. దీంతో వారంతా ఐకెపి కార్యాలయం వద్ద ఏపీయంను నిలదీసి ప్రశ్నించారు. తాను ఎవరిని కించపరిచే విధంగా అనలేదని ఏటీఎం సురేందర్ చెప్పారు. దీంతో గ్రామదీపికలు గట్టిగా నిలదీశారు. ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వివాదం జరుగుతుండగా కార్యాలయం సిబ్బంది కిటికీల నుంచి వీడియోలు తీయటం తో మరింత కోపొద్రిక్తులైయ్యారు. అరుపులు, కేకల మధ్య కార్యాలయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయం ప్రధాన గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కె. సురేందర్ మాట్లాడుతూ తాను అలా అనలేదని, ఒకవేళ అన్నట్లుగా భావించి ఉంటే క్షమాపణ చెబుతున్నా అన్నారు. దీంతో గ్రామ దీపికలు ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకురాలు రాజపుత్ర పార్వతీబాయి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు.

## పంట వ్యర్థాలను కాల్చవద్దువేసవి దుక్కులు రైతుకు మేలు

*కారేపల్లి మే 29 (ప్రభాతవార్త)*

రైతులు పంట వ్యర్థాలను కాల్చి వేయవద్దని భూమిలో ఉన్న మేలు రకం సూక్ష్మ జీవులు నశిస్తాయని తెలుపుతూ హెచ్.టీ పత్తి విత్తనాలు మానవ ఆరోగ్యానికి హానికరమని సింగరేణి మండల వ్యవసాధికారి బట్టు అశోక్ కుమార్ తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల ఎంపిక, సాగుకు రైతును సంసిద్ధత చేయడంపై సింగరేణి మండలంలోని రేలకాయలపల్లి, గుంపెళ్లగూడెం,ఉసిరికాయలపల్లి, రావోజితండా, చర్లపల్లి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, ప్రత్తి పంట అనంతరం అవశేషాలను కాల్చకూడదన్నారు.అవశేషాలు కాల్చడం ద్వారా భూమిలో ఉన్న ఆరోగ్యకరమైన సూక్ష్మ జీవులు, పోషకాలు నశించి భూమి ఆరోగ్యం దెబ్బతిని పంట దిగుబడులు తగ్గుతాయన్నారు. . పంట అవశేషాలను రోటోవేటర్ ద్వారా భూమిలో కలియదున్నడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బనం పెరిగి పంటకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని వారు తెలియజేశారు. రైతులు వేసవిలో లోతుగా వేసవి దుక్కులు దున్నుకోవాలని, దీని ద్వారా చీడ పీడలు తగ్గుతాయన్నారు. భూమిలో సరిపడ తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని, సరిపడ తేమ లేనప్పుడు విత్తుకుంటే మొలక శాతం తగ్గి రైతుకు నష్టం కల్గిస్తాయన్నారు. లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చెయ్యాలని, ఊర్లల్లో తిరిగి విత్తనాలు అమ్మేవారి వద్ద విత్తనాలు తీసుకోకూడదని తెలియజేశారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విధిగా బిల్లును తీసుకోవాలని తెలియజేశారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అందే ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఏఈవో ల వద్ద విధిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించాలని, యూరియా కోసం ఫోన్ నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు నరేష్, మహేష్, ప్రమీల, మున్నీ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రత ను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**స్వచ్ఛత, పారిశుధ్యం పై అవగాహన అలవర్చుకోవాలి**

**ఆరోగ్యకరమైన వాతావరణానికి పరిశుభ్రత దోహదం**

**బూడిదంపాడు పవర్ గ్రిడ్ స్టేషన్ ఇన్‌చార్జ్ అంకం పవన్ కుమార్**

*కామేపల్లి, మే 29 (ప్రభాతవార్త):*

పరిశుభ్రతను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని బూడిదంపాడు పవర్ గ్రిడ్‌స్టేషన్ ఇంచార్జ్, డీజీఎం అంకం పవన్ కుమార్ అన్నారు.స్వచ్ఛతా పఖ్వాడా కా ర్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ ఖమ్మం సబ్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశు భ్రత కార్యక్రమం నిర్వహించారు.పవర్‌గ్రిడ్ ఉద్యోగులు, ఏఎంసీ సిబ్బంది, భద్రతా సి బ్బంది ఇతర సహాయక సిబ్బంది ఉత్సా హంగా పాల్గొని పరిశుభ్రత పట్ల తమ బా ధ్యతను చాటిచెప్పారు.సబ్‌స్టేషన్ ఆవర ణతో పాటు సమీపంలోని బుడిదంపాడు గ్రామ బస్‌స్టాండ్ వద్ద పరిశుభ్రత కు సం బంధించిన కార్యక్రమాలు నిర్వహించి పరి శుభ్రత,పారిశుధ్యం అంశాలపై అవగాహ న కల్పించి చైతన్య పరిచారు.అనంతరం స్టేషన్ ఇన్‌చార్జ్ అంకం పవన్ కుమార్, డీజీఎం మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒ క్కరి బాధ్యత అని,ఇలాంటి కార్యక్రమాలు పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన వాతావరణ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొ ని,తమ రోజువారీ జీవితంలో కూడా పరి శుభ్రతను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం స్వచ్ఛతా పఖ్వాడా 2026 ల క్ష్యాల పట్ల పవర్‌గ్రిడ్ ఖమ్మం నిబద్ధతను తెలియజేసి పరిశుభ్రత,పర్యావరణ పరిర క్షణపై అవగాహన పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది.



## పెంచిన డీజిల్,పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

*తుంగతుర్తి. మే 29. (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపడాన్ని ఖండించాలని సి.పి.ఐ (ఎంఎల్ ) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సి.పి.ఐ (ఎంఎల్ )మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సంగెం గ్రామంలో పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ అచ్ఛే దిన్ ఆతే హై" అనే నినాదంతో మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, ప్రజలందరూ "సచ్చే" విధంగా తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ ఒక్క వారం రోజుల లోపే పెట్రోల్ డీజిల్ పై నాలుగు సార్లు రేట్లు పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడంతో ప్రతి వస్తువుపై అదనపు రేట్లు పెరిగి సామాన్యులు జీవించడం కష్టంగా తయారైందని అన్నారు. ప్రతి వస్తువుపై పన్నుల భారం పెరగడంతో పూట గడవని నిరుపేదలందరూ అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన చెందినారు. అందరికీ మంచి రోజులు వస్తాయని మురిపిస్తే, ఓట్లు వేసిన పాపానికి జనం నెత్తిన ధరల భారాన్ని మోపి రోజు కూలి నిరుపేదలను వారి పిల్లలను పస్తులు పడుకునే రోజులు తీసుకు వచ్చాడని ఆయన అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గిన ఎప్పుడూ కూడా పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గించని ప్రభుత్వాలు, ఇప్పుడు ముడి చమురు రేట్లు పెరిగిందనే నెపంతో ధరలను పెంచడం సోచినీయమని అన్నారు. పేద ప్రజలు రక్త మాంసాలు కరిగించి సంపదను సృష్టిస్తే, ఆ సంపదనంతా పారిశ్రామికవేత్తలకు, బడా కార్పొరేట్లకు దోచి పెట్టుటకు కుట్రలు పన్నుతున్నారని ఆయన తెలియజేశారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ధరలు తగ్గించుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంపత్,పావయ్య, పిటడబ్బు జిల్లా కమిటీ సభ్యురాలు పేర్ల మల్లమ్మ, గణిత, జటంగి మల్లమ్మ, సైదయ్య, సతీష్, వీరన్న, మధు, గోపమ్మ, జటంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణపోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి ఎస్పీ

*నరసింహుద్రిరాల మే 29(ప్రభాత వార్త):*

గ్రామీణ పోలీసు వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగామండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు అనంతరం పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను సమీక్షి ంచారు. స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, క్రైమ్ ప్రాపర్టీలు, సీజ్ చేసిన వాహనాలు, సీసీ కెమెరా పనితీరు, కోర్టు సంబంధిత రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్రామ స్థాయి సమాచార వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. దొంగతనాలు, చోరీలు, ఇతర ఆస్తి నేరాల నివారణకు రాత్రి, పగలు పటిష్ఠ గస్తీ నిర్వహించాలని, ముఖ్యంగా హైవేలు, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాల్లో పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టి, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులను తరచూగా తనిఖీ చేయాలనిసైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తబిత నాగారం సిఐ నాగేశ్వరరావు ఎస్సై వీరన్న పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు



## అంకుల్ కౌశిక్ నమస్తే.... చిన్నారి

**జర అప్పుడప్పుడు దవాఖాన దిక్కు చూడరాదే...**

**-- సర్కార్ దవాఖాను సందర్శించిన ఎమ్మెల్యే**

*జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాత వార్త):*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిగా పేరున్న ఈ ఆసుపత్రిలో నిత్యం సమస్యలే... అన్ని రాజకీయ పార్టీల నేతలు ఆసుపత్రిని సందర్శిస్తూనే ఉంటారు... కానీ సమస్యలు మాత్రం యాథాతథంగానే మిగిలిపోతాయి. అందులో భాగంగానే శుక్రవారం బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేడీసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, హుజూరాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. పలు వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరా తీశారు. చిల్డ్రన్స్ వార్డులోకి వెళ్ళినప్పుడు 4 సంవత్సరాల చిన్నారి అంకుల్ కౌశిక్ నమస్తే.... అంటూ నమస్కారం చేయడం అక్కడ అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తింది. ఆ చిన్నారి తల్లి ఆసుపత్రిలో డెలివరీ కాగా వాళ్ళ అమ్మమ్మతో ఆసుపత్రిలో చిన్నారి ఉండిపోయింది. ఇక్కడికి మీరు ఇక్కడికి ఎప్పటికి రావాలని చిన్నారి ఆనడం అందరిని ఆలోచింప చేసింది. ఆసుపత్రిలో వార్డులను సందర్శిస్తూ గర్భిణీ స్త్రీలు, డెలివరీ అయిన మహిళలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలు, పౌష్టికాహారం పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరా తీశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు డెలివరీ అయిన మహిళలకు ప్రభుత్వ పారితోషికంతో పాటు కేసీఆర్ కిట్లు అందించేవారని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఆ పథకాన్ని నిలిపివేసిందని, డెలివరీ అయిన మహిళలతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## టూ పోస్ట్ హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, మే 29 ప్రభాతవార్త:





హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసినటువంటి టు పోర్ట్ హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించడం జరిగింది. ఈ పరికరాన్ని ఉపయోగించి కారు యొక్క క్రింది భాగంలో చేయవలసిన ఇంజన్, గేర్ బాక్స్ రిపేర్లను సులభతరంగా చేయవచ్చును. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వాహనాలు నిరంతరం విధులకు ఉపయోగించడం వల్ల వాహనాలకు ఎర్పడే మరమ్మత్తుల కోసం మెకానికల్ వర్క్ షాపుల వద్ద ఎక్కువ సమయం వెచ్చించవలసిన పరిస్థితి ఏర్పడిందని, దానికి ప్రత్యామ్నాయం గా మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్క్ షాప్ లో హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఉపయోగించి పనిని వేగవంతంగా చేయడమే కాకుండా నిర్వహణ ఖర్చులను కూడా తగ్గించుకోవచ్చని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డిసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఓ. సుధాకర్ రావు, నరసింహారావు, లాల్ బాబు, కృష్ణ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడమే మోడీ లక్ష్యం: గౌని నాగేశ్వరరావు

పాల్వంచ ,మే 29,ప్రభాతవార్త:




పాల్వంచ మండలంలోని రెడ్డిగూడెంలో శుక్రవారం నిర్వహించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల మహాసభలో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు.కళింగ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కొత్త చట్టాలను తీసుకొస్తోందని ఆయన ఆరోపించారు. రైతులు ఏ పంటలు పండించాలి,ఎంత పండించాలి అన్న అంశాల్లో కూడా విదేశీ సంస్థల ప్రభావంతో నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు.రైతులు ఇప్పటికే అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం,కొనుగోలు కేంద్రాల లేమి,మార్కెట్లో దళారీల ఆధిపత్యం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని నిల్వ చేసుకునే సౌకర్యాలు లేక రైతులు తక్కువ ధరలకు పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.రైతాంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మహాసభకు ముందు కందాల బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా, అమరవీరుల సంతాప తీర్మానం నిర్వహించారు.కార్యదర్శి నివేదికను కామ్రేడ్ ఉప్పరబోయిన రామ్మూర్తి ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పరబోయిన రామ్మూర్తి, కళింగ రెడ్డి,కందాల బుచ్చిరెడ్డి, బత్తుల నాగరాజు,కొమరం మల్లేష్,తూము రాజయ్య,ముత్తమ్మ మణెమ్మ,అంజలి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వసతులు కల్పించాలి...

**- ఏరియా జి.ఎంను కోరిన రజాక్**

రుద్రంపూర్, మే 29 ప్రభాతవార్త:



ఏరియా లోని రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్లో, రామవరం కమ్యూనిటీ హాల్ లో మెరుగైన వసతులు కల్పించాలని ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్ ను కోరారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్ మరియు వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలి, రన్నింగ్ ట్రాక్ మరియు ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ బిగించాలి కమ్యూనిటీ హాల్ నందు ఏసీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలంలో చుట్టూ గోడలపై, సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్ ఎదురుగా ఉన్న స్థలంలో లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయాలి, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న గోడలపై సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఉంది, కమ్యూనిటీ హాల్ ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని సవినియంగా కోరారు.

## పదవీ విరమణ పొందనున్న అధికారికి ఘన సన్మానం...

రుద్రంపూర్, మే 29 ప్రభాతవార్త:



ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందనున్న జీఎం (సీఎంసీ) బత్తుల శ్రీనివాసరావు ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు సారథ్యంలో కార్యలయంలో మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... బత్తుల శ్రీనివాసరావు సింగరేణి సంస్థలో 33 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో సమర్థవంతంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనతో తమకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, సంస్థకు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని తెలిపారు. అనంతరం బత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ... పీవీకే-5 ఇంక్లైన్‌లో పనిచేసిన రోజులను స్మరించుకున్నారు. సింగరేణి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో సేవలందించడం తనకు గౌరవప్రదమైన అనుభవమని పేర్కొన్నారు. తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులు, కార్మికులు, ఉద్యోగులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) బీబత్స, వీకేసీఎం (సిఎంఓఏఐ) ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా /ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహరావు, ఏజీఎం (సివిల్) రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఎస్ఈ (ఈ ఎం) అజ్మీర శ్రీనివాస్, ఎస్ఈ నాగభూషణం, (సిఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్, ఏరియా సెక్యూరిటి అధికారి అభిలాష్, సీనియర్ పీవో ఎం.మురళీ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

పాల్వంచ ,మే 29,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి ఘనంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఇదిలా ఉండగా,ఈ నెల 31న దేవస్థానంలో చండీహోమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.పాల్గొనే భక్తులు రూ.2516 చెల్లించి టికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థి సంచలనం

**- టీజీ ఈసెట్ ఫలితాల్లో రయ్యాన్ హష్మీకి 6వ స్టేట్ ర్యాంక్**

కొత్తగూడెం టౌన్, మే 29 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహించిన టీజీ ఇసెట్ 2026 ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి మొహమ్మద్ రయ్యాన్ హష్మీ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించి సంచలనం సృష్టించాడు. గత మే 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదల కాగా, రయ్యాన్ హష్మీ స్టేట్ 6వ ర్యాంకుతో పాటు ఇంటిగ్రేటెడ్ కేటగిరీలో 587వ ర్యాంకు కూడా సాధించి డబుల్ ఘనత వహించాడు. రయ్యాన్ హష్మీ కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఫైనల్ ఇయర్ పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించాడు. డిప్లొమా తర్వాత ఉన్నత చదువులపై ఉన్న ఆసక్తితో బీటెక్‌లో చేరేందుకు టీజీ ఇసెట్ రాసి ఈ అద్భుత విజయం సాధించాడు. ప్రభుత్వ పాలిటెక్నిక్ నుంచి వచ్చి రాష్ట్ర టాప్10లో నిలవడం పట్ల అధ్యాపకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రయ్యాన్ సాధించిన విజయంపై కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. "ప్రభుత్వ కళాశాలలో చదివి, పట్టుదలతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి అని రయ్యాన్ కష్టపడే తత్వం, క్రమశిక్షణ అందరికీ ఆదర్శం" అని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా రయ్యాన్ హష్మీ మాట్లాడుతూ..."నా విజయం వెనుక తల్లిదండ్రులు, లెక్చరర్ల ప్రోత్సాహం ఉంది. డిప్లొమా చదువుతూనే ఇసెట్‌కు రోజూ 67 గంటలు ప్రిపేర్ అయ్యాను. ప్రభుత్వ కళాశాలలో చదివినా లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాలనుకున్నాను" అని తెలిపాడు. బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ లేదా మెకానికల్ విభాగంలో చేరి భవిష్యత్తులో పరిశోధనా రంగంలో రాణించాలని ఉందని అతను ఆకాంక్షించాడు.

## జేవీఆర్ ఓసీని సందర్శించిన టీబీజీకేఎస్

రుద్రంపూర్, మే 29 ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని జెవిఆర్ ఓసి, కోల్ యార్డులను పరిశీలించారు. టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య లు మేనేజర్ రాజేశ్వరరావుతో కలిసి సత్తుపల్లి ఏరియాలో కార్మికుల సంక్షేమము, వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం ఓసీ బ్రాంచ్ కార్యదర్శి అశోక్, టీబీజీకేఎస్ యూనియన్ సీనియర్ నాయకులు పిచ్చయ్య, చంద్రశేఖర్, రఘువీర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో డ్రైనేజీ పూడికతీత పనులు

**- ముంపు ప్రాంతాలలో పనులు వేగవంతం**

**- పర్యవేక్షించిన చైర్పర్సన్ సామినేని సుజాత**

**మధిర మే 29 ప్రభాతవార్త:**

వర్షాకాలంలో వర్షం నీరు సాఫీగా వెళ్లేందుకు వీలుగా పట్టణంలో డ్రైనేజీ పూడికతీత పనులకు మున్సిపాలిటీ చేపట్టింది. శుక్రవారం పట్టణం పరిధిలోని11 12వ వార్డులో రాజమండ్రి కి చెందిన పారిశుద్ధ్య కార్మికుల చే ఈ పనులను ప్రారంభించారు. పట్టణ పరిధిలో ప్రధానమైన ప్రాంతాలలో ప్రత్యేకించి వర్షపు నీరు నిలువ ఉండి సమస్య ఏర్పడే ప్రాంతాలలో ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులలో ప్రతి రోజు మున్సిపాలిటీ పరిశుద్ధ సిబ్బంది ద్వారా కాలువల పూడికతీత పనులు కొనసాగుతున్న క్రమంలో జటిలంగా ఉన్న ప్రాంతాలలో మాత్రమే ఈ పనులను ప్రత్యేకంగా కూలీలతో చేపించడం ప్రతి ఏడాది కొనసాగుతూ వస్తుంది. ఈ క్రమంలోనే వర్షాకాలానికి ముందు పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రత్యేకించి వార్డుల కౌన్సిలర్లు ఎంపిక చేసిన ప్రాంతాలలో ఈ పనులను చేపట్టే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు. పట్టణంలో పర్యావరణం పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిన క్రమంలో ఈ పనులకు ప్రాధాన్యత



ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఈ పనులను త్వరితగతిని పూర్తి చేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతున్నదని వారు తెలిపారు. 11, 12వ వార్డులలో ప్రారంభించిన ఈ పనులను చైర్ పర్సన్ సుజాతతో పాటు స్థానిక కౌన్సిలర్లు గద్దల మాధురి, 12వ వార్డ్ కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల నాని, మోదుగు బాబు, రాజా పాల్గొన్నారు.

# కోరికల సాధనకై వీఓఏల వినూత్న నిరసన

**- రఘునాధపాలెంలో 12వ రోజుకు చేరిన దీక్షలు**

**ఖమ్మం అర్బన్, మే 29(ప్రభాతవార్త):**

న్యాయమైన కోరికల సాధన కోసం వి ఓ ఏ లు గత 12 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న విషయం విధితమే.కాగా శుక్రవారం రఘునాధపాలెం కేంద్రంలోని వి ఓ ఏ లు వినూత్న నిరసన తెలిపారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట వివోఏలు చేపట్టిన నిరసన దీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. కనీస వేతనం రూ.20వేలు అమలు చేయాలని, హెచ్ఐర్ పాలసీ సౌకర్యం,ఉద్యోగ భద్రత కల్పించాలని,58 జీవో ను సవరించాలని డిమాండ్ చేస్తూ ఒంటికాలిపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఇంత ఎండలో ఉంటూ మా గోడును ఇకనైనా ప్రభుత్వం గుర్తించి పట్టించుకోవాలని.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు ప్రభుత్వాన్ని ఈ మేరకు కోరారు. ఈ కార్యక్రమంలో స్వాతి



భాస్కర్, యుగంధర్, రామారావు, సంపూర్ణ, రేణుక ఈశ్వరి, శృతి, లలిత, ఉమ రాణి, లక్ష్మీ ్మ, జ్యోతి, అనురాధ వసంత, వరలక్ష్మి ్మ, శివ, ప్రియాంక, సునీత, కాజాబీ, సలేహ, సుజాత, తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

# అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్,మే29(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు శుక్రవారం ఒక అనాధ శవానికి అంత్య క్రియలు నిర్వహించారు.ఈనెల 20వ తారీకు నాడు రాత్రిపూట ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని దానవాయిగూడెం ప్రాంతంలో మూడో లైన్ రైలు పట్టాల పక్కన సుమారు 40 సంవత్సరాల గుర్తుతెలియని మహిళా మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో పడి ఉండగా రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచినారు.ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున మృతదేహం మార్చురీలో మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని అంత్యక్రియలు చేయుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాతృ వద్దకు



చేరుకొని రైల్వే పోలీస్ వారు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# మార్స్ ప్రి స్కూల్ ను ప్రారంభించిన గుండాల కృష్ణ

**ఖమ్మం విద్యా విభాగం మే 29, ప్రభాతవార్త :**

స్థానిక డి ఆర్ డీ ఏ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్స్ ప్రి స్కూల్ ను ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిటెక్ పూర్తి చేసిన అనంతరం స్కూల్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన విద్య ను అందించేందుకు మంచి ఆలోచనతో పాఠశాల ను ప్రారంభించటం అభినందనీయమని, పాఠశాల భవిష్యత్ లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మోనిక,కరస్పాండెంట్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ లుశీలం శెట్టి వీరభద్రం,జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# విఓఏల శాంతియుత సమ్మెకు సిసిఐ(యం)సంఘీభావం

**– 20 లక్షల ఆరోగ్య బీమా, కనీస వేతనం 20 వేలు ఇవ్వాలని డిమాండ్**

**అన్నపురెడ్డిపల్లి, మే 29(ప్రభాతవార్త):** ఇందిరా క్రాంతి పథంలోని గ్రామీణ పేదరిక





నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న గ్రామసంఘాల అసిస్టెంట్లు (విఓఏ)కు ప్రభుత్వం కనీస వేతనం 20 వేలు ఇవ్వాలని.సిపిఐ(యం) పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం డిమాండ్ చేశారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మే 18 నుండి విఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు జంగిలి వెంకటరత్నం సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత సమ్మెను ఉద్దేశించి.వెంకటరత్నం మాట్లాడుతూ విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తిపచేయాలని. 20 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా ఉద్యోగున్నతులు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి. సమస్యలను పరిష్కరించాలన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా చేపట్టిన శాంతియుత నిరసనలపై ప్రభుత్వం ఉదాసీనంగా ఉండటం ధర్మం కాదన్నారు. సమ్మెలో విఓఏల మండలాధ్యక్షురాలు తాగిర్స సుజ,ఉప అధ్యక్షురాలు కమల కుమారి,కార్యదర్శి జున్ను సత్యనారాయణ,ఉప కార్యదర్శి పిల్లి నాగేశ్వరావు,కోశాధికారి కళ్యాణి,ఉప కోశాధికారి అలీంబి,పుల్లూరు వెంకటేశ్వరావు, తదితరులు ఉన్నారు.





# ఐఎన్టియుసి నాయకుడు షేక్ బాజీ మృతి

**- నివాళులర్పించిన నాయకులు**

**- ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించిన డిప్యూటీ సీఎం**

**మధిర మే 29 ప్రభాతవార్త :**



మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ (39) శుక్రవారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్య పరిస్థితి విషమించి ఆయన శుక్రవారం తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. బాజీ స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రస్థానంలో వెన్నంటి నడిచిన వారిలో ఒకనిగా ఉన్నారు. ఈయన ఆస్పత్రిలో చేరిన సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వయంగా వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. షేక్ బాజీ మృతి పట్ల ఆయన తోపాటు అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లునందిని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన పార్థీవదేహాన్ని స్థానిక మండల పట్టణ అధ్యక్షులు విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యంబాబు మిర్యాల రమణ గుప్తా రమణా నాయక్ రాజేందర్ కోరంపల్లి చంటితో పాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముస్లిం పెద్దలు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ విస్తరణలో అభ్యర్థుల గెలుపులో క్రియాశీలక పాత్రను నిర్వహించిన బాజీ అకస్మాత్తుగా మృతి చెందడం పార్టీకి తీరనిలోటని ఈ సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు శనివారం నిర్వహించనున్నారు.

# న్యూ లక్ష్మీపురం అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన ముదిగొండ ఎస్ఐ హరిత

**ముదిగొండ ప్రభాతవార్త, మే 29:**

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీ ్మపురం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని స్థానిక ఎస్ఐ హరిత పరిశీలించారు. సీఐ మురళీ ఆదేశాల మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె ప్రమాదం జరిగిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనలో పంట వ్యర్థాలకు నిరక్ష ్యంగా నిప్పు పెట్టడం వల్ల మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరిత మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో పంట వ్యర్థాలు, చెత్తకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. గ్రామస్తులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తూ, ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పూర్తి స్థాయి విచారణ అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి..

- మోయలేని భారాలతో ఆటో కార్మికుల జీవితాలు చిన్నాభిన్నం చేస్తున్న కేంద్రం
- కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేదలను నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు
- కేవలం 11 రోజుల్లోనే ఐదు సార్లు ధరలు పెంచి నడ్డి విరిచిన ఎన్డీయే సర్కార్
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్ధ నగ్నంగా, ఆటోలను లాగుతూ వినూత్న నిరసన



**కొత్తగూడెం, మే 29 ప్రభాతవార్త:** అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు నిరసనగా యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ఆటో కార్మికులు శుక్రవారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని పోస్టాఫీసు సెంటర్ నుంచి బస్టాండు సెంటర్ వరకు అర్ధ నగ్నంగా ఆటోలకు తాడుకట్టి లాగుతూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ... స్వయం ఉపాధిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోయలేని భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ పేదలను నట్టేట ముంచుతోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేవలం 11 రోజుల్లోనే ఐదు సార్లు డీజిల్ ధర పెంచి ఆటో కార్మికుల నడ్డివిరిచారని మండిపడ్డారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. లాక్‌డౌన్ కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆటో కార్మికులను ఈ ధరల పెరుగుదల మరింత కుంగదీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాలను తగ్గించి, కార్మికులను ఆదుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లి కృష్ణ, అబ్బులు, మంద శ్రీను, బాబు జానీ, ఆరెల్లి, కృష్ణ, రాంబాబు, దేశి, బడుగు భాస్కర్, చింటూ, లక్ష్మణ్, సంపత్, విజ్జి, మండల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

- అధికారులతో చర్చించిన ఏఐటీయూసీ నాయకులు



**రుద్రంపూర్, మే 29 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే5 ఇంక్లైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గని పరిసరాల్లో ఉన్న మౌలిక సదుపాయాల లోపాలు, భద్రతా అంశాలు, కార్మిక సంక్షేమానికి సంబంధించిన విషయాలపై శుక్రవారం ఉదయం నిర్వహించిన మైన్స్ కమిటీ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యంతో సవివరంగా చర్చించారు. ఈ సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్ నాయకత్వం వహించారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గనుల్లో ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తగిన సంక్షేమ సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రతా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం యాజమాన్య బాధ్యత అని స్పష్టం చేశారు. కార్మికుడు ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా ఉంటేనే గైర్హాజరు కాకుండా విధులకు హాజరవుతూ సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా కష్టపడతాడని తెలిపారు. ప్రత్యేకంగా గని పరిసరాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మైన్స్ కమిటీ సభ్యులు, గని మేనేజర్‌తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. మానేవేరు వచ్చే దారిలో వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని గుర్తించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే డ్రైనేజీ మరియు నీటి మళ్లింపు చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. అలాగే స్నానాల గదులు, కార్మికులు ఉపయోగించే సాధారణ ప్రదేశాల్లో ప్రతిరోజూ శుభ్రత నిర్వహించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత లోపిస్తే కార్మికుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి కార్మికుడికి అండగా నిలిచి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి సంక్షేమం, భద్రత, ఆరోగ్యం విషయంలో యాజమాన్యం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శ్యాంప్రసాద్, ఎస్ఓ అనిల్ సాగర్, ఎల్‌హెచ్‌డీ మరియు కామన్ సెక్షన్ ఇంచార్జి శ్రవణ్, యాక్టింగ్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి భూక్యా రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సందీప్, సుమన్, సురేందర్ రెడ్డి, దేవుసింగ్, కె. రాంచందర్, శివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సొంతింటి పథకం రుణం రూ.30 లక్షలకు పెంచాలి

- కంపెనీ మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చాలి
- కొత్త ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేయండి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, మే 29 ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం వడ్డీ లేని గృహ సాయం రూ.10 లక్షల నుండి రూ.30 లక్షలకు పెంచాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలాలతో కూడిన "సొంత ఇళ్ల పథకాన్ని" ప్రవేశపెట్టి అమలు చేయాలని, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కోరారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి పనులతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెంలోని సింగరేణి మెయిన్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీగా మార్చడం ద్వారా కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాల కార్మికులతో పాటు ఇతర ఏరియాల కార్మికులకు మెరుగైన వైద్యం అందుతుందని, అలాగే కొత్తగూడెంలో నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల నుండి రూ.14.00 కోట్లు మంజూరు చేయాలని కోరామన్నారు. సంస్థలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారు పేరు కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారుల పీఆర్‌పీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పిస్తూ తక్షణమే క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ చేపట్టాలని, బస్ స్టాండ్ నుండి త్రిమాత టెంపుల్ వరకు, హెడ్ ఆఫీస్ నుండి మెయిన్ హాస్పిటల్ వరకు లైటింగ్ ను సంస్థద్వారా తక్షణమే పనులు ప్రారంభించాలని, పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి హేమచంద్రాపురం రోడ్డును ఫోర్‌లేన్‌గా మార్చాలని, 14వ వార్డు రామాలయం నుండి ఎన్ హెచ్30 వరకు రోడ్డు అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. బాబు క్యాంప్, రామావరంలో బీటీ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని, పాత దుకాణాల స్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. లీజు భూములను మున్సిపాలిటీకి అప్పగించాలని, ఉద్యోగుల బదిలీల అభ్యర్థనలను పరిశీలించాలని, పెర్క్స్ పై ఆదాయపు పన్నును రీయింబర్స్ చేయాలన్నారు. సింగరేణి బలోపేతానికి కొత్త బొగ్గు ప్రాజెక్టులు కేటాయించాలని, దివంగత జేటీసీ చల్లా రాజా శ్రీనివాస్ కుమారుడు, వినికిడి లోపం గల చల్లా భరద్వాజ్‌కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని కోరామని, తన ప్రతిపాదనలపై సిఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి



**కొత్తగూడెం, మే 29 ప్రభాతవార్త:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడీఓసీ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ డి ఓ సి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని వివరించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఓటరును ఓటరు జాబితాలో చేర్చాలని అదేవిధంగా అనర్హులైన ఓటర్లను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని వ్యాధులను వ్యాక్సిన్ ద్వారా నివారించగలం

- వైద్య అధికారులకు అవగాహన శిక్షణలో డిఎంహెచ్ఓ తుకారాం రాథోడ్

**కొత్తగూడెం, మే 29 ప్రభాతవార్త:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిధిలోని పిహెచ్సీలు, యూపిహెచ్సి లు, యూఏఏమ్స్యూసీలు వైద్య అధికారులకు వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులు పై అవగాహన, ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పోలియో, మీజిల్స్ వ్యాధుల లక్షణాలు, అనుమానిత కేసులను గుర్తించే విధానం, వెంటనే చేపట్టాల్సి న విచారణ, నమూనాల సేకరణ, ఫాలోఅప్ చర్యలు, వ్యాధి నియంత్రణ చర్యలు, నివేదికల సమర్పణ విధానాలపై సమగ్రంగా వివరించారు. జిల్లాలో వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల నిర్మూలన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి వైద్య అధికారి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసాద్, ప్రతాప్, రాకేష్, దినేష్, హరీష్, జిల్లా పరిధిలోని అన్ని పిహెచ్సీలు, యూపిహెచ్సి లు, యూఏఏమ్స్యూసీ వైద్య అధికారులు పాల్గొన్నారు.



# పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా...?

- ఎన్నెస్పి ఆక్రమణలను తొలగించుకుంటే ఆందోళన
- గ్రీన్బెల్ట్ ఏర్పాటు ఏమైంది..?
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- ఆక్రమణలను పరిశీలించిన సిపిఐ బృందం



**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, మే 29:**
నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్దాక్షణ్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్లను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్బలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్బలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి.. రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ నాయకులు ఉపేందర్, నర్సింహారావు, సైదులు, మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 29:**
మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము తెలిపారు. నగరంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, నేత్ర, చర్మవ్యాధులు, ఈఎన్టీ, స్త్రీరోగాలు, శిశు వైద్యం, యూరాలజీ, న్యూరో, సైకియాట్రీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించనున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్ రే, మామోగ్రామ్ వంటి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు పొందేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు హాజరై ఆరోగ్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ కన్నెర్ర

- వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ నాయకులు
- ధరలు దించకపోతే తగిన గుణపాఠం చెబుతాం
- డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరిక




**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త, మే 29:**
కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు పెంచుతున్న పెట్రోల్,డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ కన్నెర్ర చేసింది.ఆ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం లో నిరసన ర్యాలీ వినూత్న పద్ధతిలో చేపట్టారు. ఐఎన్టీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు నారాల నరేష్ మోహన్ నాయుడు పర్యవేక్షణలోపెరిగిన పెట్రోల్ , డిజిల్ , గ్యాస్ ధరల కు నిరసనగా కార్యక్రమం చేపట్టారు.స్థానిక కాంగ్రెస్ ఆఫీస్ నుండి బాబు రావు పెట్రోల్ బంక్ మీదుగా భారీ ర్యాలీ గా బయలుదేరి మయూరి సెంటర్ కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆటో ని పెట్రోల్ డీజిల్ రేట్లకు నిరసనగా తాళ్లతో లాగుతూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత 15 ఏండ్లలో ఎన్నోసార్లు పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి అంబానీ,అదానీలకు అనుగుణం గా పేద ప్రజల నడ్డివిరిచే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.వెంటనే కేంద్రం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని లేని పక్షాన నిరసనలను ఉదృతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ఐ ఎన్ టి యు సి మోటార్ రంగ జిల్లా అధ్యక్షులు పాల్వంచ కృష్ణ ఆటో జిల్లా నగర సంఘాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి , తోట సైదులు, నగర ఉపాధ్యక్షులు ఫజల్ సిద్దాల నగేష్ , సెక్రటరీ లు జనార్ధన చారి ,మెహరాజ్, బొడ్డు ఉపేందర్ , రవి నాయకులు ఐ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , జిల్లా సెక్రటరీ పోతగాని రమణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రతిభ రెడ్డి , సుగుణ , ఫరీద్ పాలకుర్తి నాగేశ్వరరావు ,జోగారావు , ఉమారావు తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణ పూర్తి చేసుకున్న అగ్రి ఇన్పుట్ డీలర్స్

- ముఖ్య పర్యవేక్షకుడిగా జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

**ప్రభాతవార్త వ్యవసాయం మే 29:**




శుక్రవారం ఉదయం వివి పాలెం రైతు వేదిక నందు సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది అగ్రి ఇన్పుట్ డీలర్స్ కు ఫైనల్ పరీక్షలు రెండు రోజులు నిర్వహించడమైనది. మొదటి రోజున రికార్డ్స్ తనకి, స్పాటింగ్ స్పెసిమెన్ ఐడెంటిఫికేషన్ నిర్వహించడం జరిగింది. రెండవ రోజు తీరి ఫైనల్ పరీక్ష మరియు, వైవా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ లవ్ కుమార్ మరియు సమితి తరపున శ్రీమతి అనిత ఏడిఏ సమక్షంలో పరీక్ష నిర్వహించడం అయినది. 40 తీరి తరగతులు మరియు, ఎనిమిది క్షేత్ర ప్రదర్శనలో బోధించబడిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల పాఠాల నుండి పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రి ఇన్పుట్ డీలర్స్ ఖమ్మం జిల్లా నుండి 40 మంది హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతుల నందు సాంప్రదాయ వ్యవసాయం ఎలా చేయాలో, రసాయన ఎరువులని వాడకం ఎలా తగ్గించాలో అగ్రి ఇన్పుట్ డీలర్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య. మేనేజ్ తరుపున సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ లవ్ కుమార్, శ్రీమతి అనిత, ఇంటూరి భాస్కరరావు హాజరై పరీక్షా నిర్వహణను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ (విశ్రాంత ఏడిఏ, ) రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# యశోదలో అడ్వాన్స్ లాపరోస్కోపిక్, రోబోటిక్ క్యాన్సర్ చికిత్స

- విలేకరుల సమావేశంలో డాక్టర్ వై.శ్రీమన్నారాయణ

**ఖమ్మం వైద్య విభాగం, మే 29(ప్రభాతవార్త):**



హైదరాబాద్ నగరం సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో అడ్వాన్స్ లాపరోస్కోపిక్,రోబోటిక్ తో క్యాన్సర్ చికిత్స విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ వై. శ్రీమన్నారాయణ తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్ లాపరోస్కోపిక్,రోబోటిక్ సర్జన్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ... ఇటీవలే ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక పేషెంట్ పిత్తాశయం క్యాన్సర్ తో యశోద హాస్పిటల్ ను సంప్రదిస్తే ఆమెకు లివర్ ఫంక్షన్ టెస్ట్ లు చేసి అడ్వాన్స్ లాపరోస్కోపిక్ , రోబోటిక్ సర్జరీ తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని పేర్కొన్నారు,గాల్ బ్లాడర్ లో ఎక్కువ రోజులు స్టోన్స్ పెట్టుకున్న ఈలాంటి సమస్య వస్తుందని అన్నారు. ప్రస్తుత మానవ జీవన విధానంలో గ్యాస్టిక్ క్యాన్సర్లు చాలా ఎక్కువగా ఉన్నాయని , సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల,జంక్ ఫుడ్ , సిగరెట్స్ మద్యపానం మరి కొంతమందికి వారస్వతంగా ఆడవాళ్లకు మగవాళ్లకు అందరికీ వస్తుందని తెలిపారు . వారసత్వంగా వచ్చే క్యాన్సర్లు ఈ జనరేషన్ వాళ్ళు కూడా వచ్చే అవకాశలు ఎక్కువ ఉన్నాయి . తక్కువ వయసు వాళ్లకు కూడా వస్తాయి . కొంతమంది ఫాస్టింగ్ చేసి వెయిట్ లాస్ అయ్యే వాళ్లకు మరియు ఫ్యామిలీ హిస్టరీ ఉండేవాళ్లు ఎక్కువ అవకాశలు ఉన్నాయన్నారు . వాళ్ల పేరెంట్స్ కి ఎప్పుడైతే క్యాన్సర్ వచ్చిందో టెన్ ఇయర్స్ ముందే రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసుకోవాలి . 5 ఇయర్స్ కి ఒకసారి ఎండోస్కోప్ , రెగ్గర్ అల్ట్రా సౌండ్ టెస్టులు చేయించుకుని ఫాలో అప్ చేసుకుంటే సింపుల్గా కంట్రోల్ చేసుకోవచ్చు . రెగ్యులర్ గా కడుపునొప్పి , బరువు తగ్గటం , ఆకలి లేకపోవడం , వాంతులు అవ్వడం లక్షణాలు ఉంటే అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నట్టు . వెంటనే సంబంధించిన డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . పేగు సర్జరీ చేస్తే మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు . మోస్ట్ డేంజర్ గాలి బ్లాడర్ క్యాన్సర్ . అవుట్ సైడ్ ఫుడ్ మ్యాగ్జిమం అవాయిడ్ చేయాలి . నిద్ర మంచిగుండాలి , ఎక్కువ స్టెయిన్ పడొద్దు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి . మన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో అడ్వాన్స్ కీమోథెరపీ , రేడియోథెరపీ మరియు అన్ని విధాల క్యాన్సర్లకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులో ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో లీపి. శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అంధకారం

## - రేవంత్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్

## - మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ధ్వజం




**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో తెలంగాణ అంధకారంలోకి వెళ్లిపోయిందని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందని పినపాక మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే స్కామ్‌లకు కేరాఫ్ అడ్రస్ అని ఆయన విమర్శించారు. ఆయన శుక్రవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అసలైన కాంగ్రెస్‌ను చంపేసి, పసుపు కాంగ్రెస్, కార్పొరేట్ కాంగ్రెస్ పాలన సాగిస్తున్నారనిమండిపడ్డారు.బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు అన్నీ ఒకే తాను ముక్కలని, ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది కేవలం టీడీపీకాంగ్రెస్ కూటమి ప్రభుత్వమేనని ఆరోపించారు. ఈ విషయాన్ని అసలైన, పాత కాంగ్రెస్ నాయకులు గ్రహించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా వారంతా బీఆర్ఎస్ పార్టీతో చేతులు కలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్థికంగా బలంగా ఉన్న సంస్థలను సైతం ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని రేగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు సిరుల తల్లి లాంటి సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం కొద్ది నెలల్లోనే రూ. 4వేల కోట్ల ఓవర్‌డ్రాఫ్ట్ (ఓడీ) లోకి నెట్టేసిందని అన్నారు. రైతాంగం పరిస్థితి దారుణంగా తయారైందని, ఎంతో కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కు లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ (శాంతిభద్రతలు) పూర్తిగా క్షీ ణించాయని, పట్టపగలే మహిళలకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పనులను పూర్తిగా గాలికొదిలేశారని రేగా కాంతారావు మండిపడ్డారు.నియోజకవర్గంలో ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ నాయకులను ప్రజలు గల్లా పట్టుకుని నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ మార్కు మోసపూరిత పాలనపై ప్రజల్లో నిజాలు తెలిసొచ్చాయని,రాబోయే రోజుల్లో నూటికి నూరు శాతం మళ్లీ వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రేగా కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, నూకారపు రమేష్, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సింహారావు, బోశెట్టి రవి, సృజన్, రంజిత్, సూర్యం లు పాల్గొన్నారు.




# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం మణుగూరులో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటీసీ కామిశెట్టి రామారావు, మాజీ సర్పంచ్ కుర్సం రాంబాబు, మేడ వెంకటేశ్వర్లు, మేడ రామారావు,తంత్రపల్లి శోభన్, అలవాల సత్యం,బత్తరామారావు, మునిగేల లక్ష్మణ,గుమ్ముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**




సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )గుర్తింపు కార్మిక సంఘంతో శుక్రవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మేనేజ్మెంట్ స్ట్రక్చర్ సమావేశం ఏరియా జీఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ సమస్యలను ప్రస్తావించారు. జీఎం దుర్గం రామ చందర్ దృష్టికి తీసుకొని వచ్చిన సమస్య లను పరిష్కారం చేసేందుకు వెంటనే అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించి నట్లు వై. రాంగోపాల్ తెలిపారు.ఈ స్ట్రక్చర్ సమావేశంలోమణుగూరు ఏరియా జనరల్ ఏజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఎస్ టూ జీఎం బి శ్రీనివాస చారి ఏరియా ఉన్నతాధికారులు, ఏఐటీయూసీ జీఎం కమిటీ మెంబర్స్ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్ మజ్జిగ పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**




వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మణుగూరు పట్టణంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాటసారులకు, ప్రయాణికులకు సుమారు 500 మందికి పైగా ఉచితంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ ఎం. శ్యామ్, వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి గౌరీ శంకర్, ట్రెజరర్ సుగ్గల సూర్యం, ముఖ్యులు బండారు నర్సింహారావు, మోహన్ రావు, వనమా లక్ష్మీ నారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)

## మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మణుగూరు లో నిరసన కార్యక్రమం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 25 వరకు 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. నాలుగు విడతలుగా పెట్రోల్ పై 7 రూపాయల 38 పైసలు, డిజిల్ పై 7 రూపాయల 52 పైసలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల పై మోయలేని భారాలు మోపిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు, ఇతర ధరలు పెరిగి సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్లా అశోక్, ఆకుల. సత్యనారాయణ, పి. సంజీవరెడ్డి, వంశీకృష్ణ, సతీష్ బాబు, జంపయ్య, సుధాకర్, పివి శ్రీనివాస్, చెట్టుపల్లి. నాగేశ్వరరావు, తిరుపతి, పాల్గొన్నారు.

# అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలి

## - మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రామ చందర్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడే కార్యక్రమాల ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సంబంధిత అధికారులతో కలిసి భద్రాద్రి స్టేడియంను సందర్శించి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే జూన్ 2న నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా, విజయవంతంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు హాజరయ్యే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బి శ్రీనివాస చారి గారు, ఎస్ . రమేష్, జి. శివ ప్రసాద్ కే. శ్రీనివాస్, వి రామేశ్వర రావు , సింగు శ్రీనివాస్, పాల్ ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వైరంగోపాల్ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ శ్రీకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నష్టం తెచ్చేవారిని ఉపేక్షించేది లేదు

## - మండల అధ్యక్షుడు రామనాథం



**పినపాక,ప్రభాతవార్త,మే 29:**

కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం, కాంగ్రెస్ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రెటరీ బోడ రమేష్ స్పష్టం చేశారు.ఇటీవల కొన్ని పత్రికలు,సోషల్ మీడియా వేదికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశాలపై ప్రచారంలోకి వచ్చిన వార్తలపై పార్టీ అధిష్టానం సీరియస్‌గా దృష్టి సారించిందని తెలిపారు.అట్టి విషయాలపై సమగ్ర విచారణ అనంతరం త్వరలోనే పార్టీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు.పార్టీ పేరు చెప్పుకొని ఎవరైనా ప్రజలను,అధికారులను లేదా కార్యకర్తలను బెదిరించే ప్రయత్నాలు చేస్తే అలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీకి ఒక వ్యవస్థ, క్రమశిక్షణ,నిబంధనలు ఉన్నాయని వాటికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.కొంతమంది వ్యక్తులు తమను తాము మండల అధ్యక్షులుగా ప్రచారం చేసుకోవడం,పత్రికల్లో వార్తలు రాయించుకోవడం జరుగుతోందని,ఇది పార్టీ విధానాలకు వ్యతిరేకమని రామనాథం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించిన 17 నామినేషన్లలో ఎంపికైన వారే మండల అధ్యక్షులుగా గుర్తింపు పొందారని స్పష్టం చేశారు.అధిష్టానం నిర్ణయించిన నాయకత్వాన్ని ప్రతి కార్యకర్త గౌరవించాలని సూచించారు.పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యక్తిగత ప్రచారం కోసం పార్టీ పేరును దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు అందరూ క్రమశిక్షణతో పనిచేసి పార్టీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, భూపాలపట్నం సర్పంచ్ స్వప్న,ఉప్పాక సర్పంచ్ బాబురావు,ఉపసర్పంచ్ కోడెం రామ్ మోహన్ రావు,సంపత్,మార్తా మనోజ్,నక్కల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

దమ్మపేట, మే 29 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్, ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పందూరి వీరబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. పెంచిన ధరలకు నిరసనగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వారు మాట్లాడుతూ మే 15 నుంచి మే 25 వరకు 10 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. 4 విడతలుగా పెట్రోల్ పై 7 రూపాయల 38 పైసలు, డీజిల్ పై 7 రూపాయల 52 పైసలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజల పై మోయలేని భారాలు మోపిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలు, ఇతర ధరలు పెరిగి సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం లక్ష్మయ్య, కుంజ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో పలువురిని పరామర్శించిన మెచ్చ

దమ్మపేట, మే 29, (ప్రభాతవార్త)

దమ్మపేట మండలానికి చెందిన పలువురు ఖమ్మం లో పలు వైద్యశాలలో చికిత్స పొందుతుండగా వారిని మాజీ ఎమ్మెల్యే మచ్చా



నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. లింగాలపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు లాలు ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మంలోని యలమద్ది ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. తాటిసుబ్బన్నగూడెం సర్పంచ్ సవలం స్వాతి భర్త సవలం రవి ఇండస్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోగా వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి వెంట హరికృష్ణ, తాటి ప్రదీప్ చంద్ర, మాజీ సర్పంచ్ తాటి అశోక్ ,మండవ సత్య, తాటి నవీన్ తదితరులు ఉన్నారు.

# 9వ వార్డులో పర్యటించిన పంచాయతీ పాలకవర్గం

దమ్మపేట, మే 29 (ప్రభాతవార్త):

దమ్మపేట పంచాయతీలోని 9వ వార్డులో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్, వార్డు సభ్యులు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ తో కలిసి కొత్తపేటలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వర పరిష్కారం కోసం



సంబంధిత సిబ్బందితో పనులు చేయించారు. ముఖ్యంగా మురుగునీటి కాలవలు, మంచినీరు నల్లాలో నెమ్మదిగా రావడం, సిమెంట్ రోడ్డు అంచుకు కంచె వేసి క్లాత్ కట్టి రోడ్డు టర్నింగ్ కనపడకుండా చేయడం, పాడు పడిన ఇండ్లను వదిలేసి చెత్త పెంచడం, రోడ్డు ప్రక్కన చెత్త వేసి ప్రదేశాలను కలుషితం చేయడం, రోడ్డు పై పుల్లలు, ఇంటి నిర్మాణ మెటీరియల్, మట్టి పోసి ఆక్రమించడం, మురుగు నీరు, వర్షపు నీరు వెళ్ళకుండా ఇండ్ల ముందు ర్యాంప్ లు, ఇండ్ల పైకి వాలి ఉన్న చెట్టు తదితర ప్రధాన సమస్యలను గుర్తించి సంబంధిత వారికి వెంటనే తీయాలి అని లేని పక్షంలో పంచాయతీ వారు జే.సి.బి పెట్టి శుభ్రం చేయిస్తాం అన్నారు. పెన్షన్ పెట్టుకునే వారిని అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగని వారిని లైవ్ ఫోటో తీయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, రూపా రాంబాబు, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, పిట్టల శ్రీనివాసరావు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్‌లైన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

అశ్వారావుపేట రూరల్, మే 29 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజల మీద మోయలేని భారాలను మోపుతుందని, దానికి నిదర్శనం ఇటీవల కాలంలో ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగి ఫలితాలు విడుదలైన తర్వాత కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంట గ్యాసులపై ధరలు పెంచడమే అని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచడం ద్వారా మోడీ ప్రభుత్వం అంబానీ ఆదాని ఇతర కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా నడుచుకోవటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంగాల కన్నయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, గొంది లక్ష్మణరావు, గంగా, వాసం పోతురాజు, వెంకటేశు, రంగారావు, కారం వెంకటేష్, మడకం రామకృష్ణ, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.




# మహిళ,దివ్యాంగుల సంఘాలకు రుణాల పంపిణీ

దమ్మపేట రూరల్ మే 29 (ప్రభాతవార్త :



మహిళ,దివ్యాంగుల సంఘాల సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని మండల సమైక్య ఆధ్వర్యంలో స్థానిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు, మహిళా సంఘాలకు అవసరమైన రుణ సదుపాయం, బ్యాంకు లింకేజీ, గ్రామీణ జీవనోపాధి మిషన్, సామాజిక పెట్టుబడి ద్వారా మంజూరు చేసిన మొత్తం రూ : 1,కోటి 50 లక్షల మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, సిడిపిఓ సత్య, ఎస్సిఐ ఫీల్డ్ ఆఫీసర్, ఏ.పి.ఎం. సంతోష్ కుమార్ మండల సమైక్య పాలకవర్గ సభ్యులు సీ.సీ.లు పాల్గొన్నారు.

# కాలినడకన చిన్న తిరుపతికి భక్తులు

దమ్మపేట రూరల్ మే 29 (ప్రభాతవార్త :

శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు దమ్మపేట నుంచి భక్తులు కాలినడకన ద్వారకా తిరుమలకు (చిన్న తిరుపతి) బయలుదేరారు.



దమ్మపేట నుంచి సుమారు 70 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. స్వామి వారిపై ఉన్న అపార భక్తితో ఎలాంటి అలసట లేకుండా ఈ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ద్వారక తిరుమల వెళ్ళే వారిలోకందుకూరి సాయి మణికంఠ, మణికంఠ చిన్న, దేవదాస్ ఉన్నారు.

# నేడు కిష్టంపేటలోపౌర హక్కుల దినోత్సవం.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ కిష్టం పేట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సం దినోత్సవం నిర్వహించబడుతుందని మండల తహసిల్దార్ డి.రాజమల్లు శుక్ర వారం తెలిపారు.దీనికి మండలములో నీ సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గిరిజనులపై సింగరేణి సంస్థ,ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం ఆపాలి.

కారేపల్లి మే 29 ప్రభాతవార్త

ఏళ్ల తరబడి తమ భూములను సాగు చేసుకుంటూ రెవిన్యూ నుండి పట్టాలు పొందినా ఆ భూములపై మీకు హక్కు లేదంటూ సింగరేణి సంస్థ భూములను ఆక్రమించేందుకు గిరిజనులపై పోలీసు బలగాలని ఉసిగొల్పి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ అన్నారు. శుక్రవారం టెకులగూడెం గిరిజన రైతులు సింగరేణి సంస్థ ఆక్రమించే భూముల వద్ద నిరసన తెలియజేశారు. టేకులగూడెం గ్రామానికి చెందిన 30 మంది గిరిజనుల భూమి సుమారు 20 ఎకరాల భూమిని ఆక్రమించేందుకు సింగరేణి సంస్థ,ఫారెస్ట్ అధికారులు కుమ్మక్కై రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రైతుల భూముల చుట్టూ కందకాలు తవ్వి బొందల గడ్డగా మార్చి రైతులను తీవ్రంగా నష్టం చేసి 2002లో ఓసి పనులను నిలిపివేసి వెళ్లిపోయిన సింగరైన సంస్థ 30 సంవత్సరాల తర్వాత రైతులు సాగు చేసుకునే భూములను గుంజుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. తమ ఆధీనంలో ఉన్న భూములకు రెవెన్యూ శాఖ సర్వేలు నిర్వహించి పట్టాలు ఇచ్చినప్పటికీ సింగరేణి సంస్థ భూములను గుంజు కోవడానికి దూకుడుగా ముందుకు వస్తుందని అన్నారు. గిరిజనుల హక్కుల ప్రకారం 1/70 యాక్ట్ లో మూడు సంవత్సరాలు గిరిజనుల ఆధీనంలో భూమి ఉంటే ఆ భూమి గిరిజనులకే సొంతమని ఉన్నప్పటికీ చట్టాలను లెక్కచేయకుండా సింగరేణి సంస్థ,ఫారెస్ట్ అధికారులు రైతుల భూమిని గుంజుకుంటున్నారని వారికి ఈ హక్కు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ భూముల మధ్యలో ఉన్న రహదారికి రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెండు కోట్ల రూపాయల వ్యయం తో శంకుస్థాపన చేశారని ఆ రహదారిని సైతం బ్లాక్ చేయడానికి సింగరేణి అధికారులు పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రహదారిని మూసివేస్తే అనేక గ్రామాలకు ప్రయాణం చేసే ప్రజలు, వాహనాలు ప్రయాణం చేయడానికి ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. గిరిజన చట్టాలకు తూట్లు పొడిచి గిరిజన ప్రజలను నష్టం చేయాలని చూస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ భూములపై గ్రామసభ తీర్మానం ఆమోదం లేకుండా సింగరేణి సంస్థ అధికారులు భూములను ఆక్రమించడానికి కవ్వింపు చర్యలకు పాల్పడితే జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాలని అన్నారు. ఆ భూములపై ప్రజలకు ఉన్న హక్కులతో న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా తగిన బుద్ధి వారికి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి భూముల జోలికి రాకుండా సింగరేణి సంస్థను ఆపు చేసి అనేక గ్రామాలకు ప్రయాణించే రహదారి ఏర్పాట్ల పనులను పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టేకులగూడెం ఉపసర్పంచ్ బిక్కసాని భాస్కరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామ కార్యదర్శి గుగ్గిల రాము గుమ్మడి ఎర్రయ్య మూర్తి ప్రకాష్ పాయం రవి భూక్య రాంజీ గొగ్గల రామారావు మూడు శంకర్ మూడు కృష్ణమూర్తి రాగబోయిన గూడెం ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు




## రోడ్డు ప్రక్కన కాలిన చెట్లు

### వైరా సీఐ ఎస్ఐ పరివేక్షణలో తొలగింపు

వైరా రూరల్ 29 (ప్రభాతవార్త)

వైరా మండలం రెబ్బవరం.గొల్లపూడి గ్రామాల మధ్య మధిర జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన రహదారిపై ఇటీవల అగ్నికి కాలిపోయిన చెట్లను మండల అధికారుల సమక్షంలో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఇటీవల గత నాలుగు రోజుల క్రితం గొల్లపూడి గ్రామ సమీపంలో జామాయిల్ తోట పక్కన పంట పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతంలోని జామాయిల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గురువారం ఉదయం కాలిపోయిన చెట్టు ప్రధాన రహదారిపై పడిపోవడంతో అదే సమయంలో కారులో వెళుతున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు కారుపై చెట్టు పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. దీంతో ప్రధాన రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు కాలిపోయిన చెట్లను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి చెట్లను తొలగింపు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటప్రసాద్ మాట్లాడుతూ పంట పొలాలలో రైతులు వ్యర్థాలకు నిప్పు పెట్టటం వలన చుట్టుపక్కల ప్రాంతాలలో తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రియ నాయక్, వ్యవసాయ శాఖ ఏడి కరుణశ్రీ, ఫారెస్ట్ అగ్నిమాపక సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

**లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలి**

**విధిగా డీలర్ల నుండి కొనుగోలుకు సంబంధించిన రసీదులు తీసుకోవాలి**

**కామేపల్లి ఏవో బి.తారా దేవి**

కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లోని హరిచంద్రపు రం, శ్రీరామ్ నగర్ తండా తదితర గ్రా మాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సారథ్యంలో శుక్రవారం నకిలీ విత్త నాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండా లని కోరుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వ హించారు.పంట అవశేషాలను కాల్చకుం డా భూమిలోకి కలిపి వేసుకోవాలని కోరా రు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి.దీపక్ రెడ్డి,రైతులు భూక్యా రంజిత్,భూక్య శ్రీను,భూక్యా హనుమ, వం కుడోత్ సక్రు,భూక్యా చింతా మణి, భూక్య సక్రీ, ఆంగోత్ ఆదిలక్ష్మి, బానోత్ రేణుక, భూక్యా తిరుపతి తదితరులు పాల్గొన్నారు. తొలుత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలుకు సంబంధించి డీలర్ల నుండి విధిగా రసీదులను తీసుకోవాలని కోరారు.ఈ మేరకు గ్రామ పురవీధుల్లో రైతులతో ఇంటింటా ముమ్మరంగా ప్రచారం నిర్వ హించి చైతన్య పరచడం జరిగింది.



## కామేపల్లి లో కళ్లకు గంతలు కట్టుకొని వివోఏల వినూత్న నిరసన

కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లో వివో ఏలు కళ్లకు గంతలు కట్టుకొని శుక్రవారం వినూత్నంగా నిరసన తెలిపారు.తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సత్వ రమే పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మెలో భాగంగా 11వ రోజు కళ్లకు గంత లు కట్టుకొని నిరసన తెలపడం జరిగింది.సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శీను, వివోఏ ల సంఘం మండల గౌరవ అధ్యక్షులు మానుకొండ ఆనందరావు లు మాట్లాడుతూ వివోఏ లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,అర్హులైన వా రికి సిసిలుగా పదోన్నతులు కల్పించాలని, సామాజిక ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించా లని కోరారు.ట్యాబ్లు ఇవ్వాలని,జీవో నెం బర్ 58ను సవరించాలని డిమాండ్ చేశా రు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కా ర్యదర్శి సుజాత,వీరారెడ్డి,గడ్డం పద్మ, సబి తా,నాగమణి ,ధనమ్మ,నిర్మల,విజయలక్షి మ్మ, రవి,రమేష్, భరత్,రామ్జి,డి.రమేష్,దైద పద్మ,జయమ్మ,మంగీలాల్,బొందల నాగ మణి,గోకర ముత్తమ్మ,మండల ఉపాధ్య క్షురాలు మాలోత్ గోపి,మంగమ్మ,మంజుల పాల్గొన్నారు.






## రాజ్యసభ ఎంపీ నిధులతోసిమెంట్ రోడ్డుపనులు ప్రారంభం

**పంచాయితీ భివృద్ధికి కృషి చేస్తా**

**పోలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ**

కారేపల్లి మే 29 ప్రభాతవార్త

పొలం పల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి దిశగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ అన్నారు. రాజ్య సభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి రాజ్యసభ నిధులతో పోలంపల్లిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ మాజీ సర్పంచ్ పోలంపల్లి బద్రు నాయక్ నేతలు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించే ఉద్దేశంతో ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సంజీవ్ కుమార్, శివరామ్ , రమేష్, ఉప సర్పంచ్ గుగులోత్ సర్వాన్, మాజీ సర్పంచులు దారావత్ భద్రూనాయక్ , అలెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుభూక్యా భద్రు,వినాయక్, ప్రభాకర్, మునీరం ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గూగులోత్ నవీన్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గూగులోత్కళ్యాణ్,జగ్య, కూన, మూతి కోటయ్య, తాటి పాపారావు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:

టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్,ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ని తె లంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశా రు.ఈ సందర్భంగా కామేపల్లి మండలం లో నెలకొన్న పార్టీ పరిస్థితులను చర్చించా రు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మండల కాంగ్రె స్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మపాలనలోనే మహిళలకు సంక్షేమ పథకాలు..

**- ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి మే 29 ప్రభాతవార్త:**





ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రాష్ట్ర టీ పిసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రాంగణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీలోని పేద కుటుంబాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహిళలకు చీరలు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు పురుషులతో దీటుగాఅన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మహాలక్ష్మి ౖ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ్ లక్ష్మీ ౖ పథకం, షాదీ ముబారక్, వడ్డీ లేని రుణాలు, ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. మహిళలు సమాజంలో ఒక శక్తిగా ఎదగాలని, మహిళలను కోటీశ్వరులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో అమలు గాని పథకాలు నేడు ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ ,రైతు భరోసా, ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల కోసం అమలు చేస్తున్న ఈ పాలనను రానున్న కాలంలో మీరు అందరూ దీవించాలని ఎమ్మెల్యే మహిళలను కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన తీరుపై లబ్ధి పొందుతున్న పలువురు మహిళలు ఈ సమావేశంలో మాట్లాడి ప్రభుత్వ పాలన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాష, బొంతు సుమలత వేణు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, విరివాడ అపర్ణ, మట్ట దేవజ్యోతి, కర్నాటి విజయలక్ష్మి ౖ, ఉప్పు నాగమణి , నసీమా షరీఫ్, దేవి స్వీట్ శీను, మందపాటి ప్రభాకర్ రెడ్డి, శరత్చంద్ర, గ్రాండ్ మోలాలి, దూదిపాల రాంబాబు , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగాదే చెన్నారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాష, అధికారులు అనధికారులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# నూతన పర్సనల్ మేనేజర్ తిరుపతినీ సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు..

**సత్తుపల్లి మే 29 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా నూతన పర్సనల్ మేనేజర్ గా ఎల్ తిరుపతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, సత్తుపల్లి లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేలా నూతన పర్సనల్ మేనేజర్ తిరుపతి పనిచేయాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా పారదర్శకత, కార్మికులతో సమన్వయం వంటి అంశాల్లో ఆయన సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తారనే నమ్మకంఉందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం ఉద్యోగుల మధ్య వారధిగా పనిచేస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సూర్యప్రకాష్, నర్సింహారావు, దారభీమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నిలువ నీడ లేక ప్రయాణికులు ఇబ్బందులు

**కల్లూరు, మే 29, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీలోని ప్రయాణికులకు నిలువ నీడ లేక ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. మండే ఎండలకు బస్సులు కోసం ఎదురు చూసే సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు .కల్లూరు లోని ఎన్ ఎస్ పి క్రాస్ రోడ్ ,సబ్ కలెక్టర్ కార్యాలయం, పాత బస్టాండ్ ,అంబేద్కర్ నగర్ వద్ద ,నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో బస్సు షెల్టర్లు ఎండకు వానకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్ షెల్టర్ ల నిర్మాణంకు గత మూడు సంవత్సరాల క్రితం నిర్మాణానికి తీర్మానాలు జరిగాయి. కల్లూరు నుంచి ఖమ్మం సత్తుపల్లి తిరువూరు మధిర ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు పాట్లు గమనించి వారి సౌకర్యార్థము బస్సు షెల్టర్ లు నిర్మించేందుకు తీర్మానాలు జరిగాయి. ప్రస్తుతం బస్సు షెల్టర్లు నిర్మాణాలు నిర్మించేందుకు నిధులు కొరతతో వెనకాడినట్లు తెలియ వచ్చింది ప్రస్తుతం షెల్టర్లు లేనందున చెట్లు నీడే దిక్కు అంటూ బస్సు వచ్చేవరకు ఉంటున్నారు. ప్రయాణికులు ఇబ్బందులను గమనించి ఆర్ అండ్ బి నేషనల్ హైవే వారు గమనించి ప్రయాణికుల అవసరాల నిమిత్తం బస్సు షెల్టర్లను నిర్మించాలని ఆయా శాఖల అధికారులను ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

# రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**– కల్లూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**

**కల్లూరు, మే 29, ప్రభాతవార్త:**



రాబోయే రోజుల్లో కల్లూరు మునిసిపాలిటీ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతా అని కల్లూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడి ఒక సంవత్సరం అయినా సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కమిషనర్, కౌన్సిలర్స్, మరియు సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ కల్లూరు మేజర్ గ్రామపంచాయతీని కాంగ్రెస్ పార్టీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కృషితో మున్సిపాలిటీగా ఏర్పడిందని గుర్తు చేశారు. వారి సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతానని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కోటేశ్వర కృష్ణారెడ్డి,, కమిషనర్ సిహెచ్ రాజశేఖర్, మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, మున్సిపల్ కౌన్సిలర్స్ దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, దార్ల లక్ష్మి నరసింహారావు, గుండ్ల పుల్లారావు, షేక్ ఇస్మాయిల్, పెదగంటి రామకృష్ణ, కృష్ణం శెట్టి లక్ష్మీ కొండలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల సాధన కోసం వివోఏలు ప్రదర్శన

**పెనుబల్లి, మే 29, ప్రభాతవార్త:**



ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పేదలకు సేవ చేసే తమ పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వివోఏ లు శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎంఆర్ఓ కార్యాలయం నుండి వి ఎం బంజర్ రింగ్ సెంటర్ వరకు ప్రదర్శన కొనసాగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు ప్రదర్శన ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రజలకు 50 రకాల సేవలను అందిస్తున్న వివో లకు ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో సైతం ఉద్యోగ భద్రత కోసం మహిళలు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి వివో కి పదోన్నతి కల్పించి 20,000 వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమలో కృష్ణయ్య రాధిక రాంబాబు మండలంలోని వి వివోలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను తగ్గించాలి..

**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్**

**ములకలపల్లి, మే 29 ప్రభాతవార్త :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తో పాటు నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్ చేసింది. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ములకలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. గత 12 ఏళ్లుగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు బస్సు, రైల్వే, విమాన ఛార్జీలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజల జీవనాన్ని కష్టతరం చేసిందన్నారు. నిత్యావసర సరుకులు, కిరాణా, మందుల ధరలు సామాన్యుడికి అందని ద్రాక్షలా మారాయని, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుల మందుల ధరలను కూడా పెంచి రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజలు తమ సమస్యలపై పోరాడుతుంటే మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బండారు నాగేంద్రబాబు, ఎర్రగొర్ల రామారావు, ఒరుగంటి శ్రీను, ఊకే వెంకటేష్, సవల్ల శివ, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి**

**ప్రతి ఇంటికి బీఎల్వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి**

**ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**







ఖమ్మం, మే29, ప్రభాత వార్త:

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షి స్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిరక్ష ్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ 2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేయాలి

**నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి**

**గంజాయి హాట్ స్పాట్స్ లపై ప్రత్యేక నిఘా**

**మత్తు పదార్థాలు రవాణా చేసిన, సేవించిన కఠిన చర్యలు**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్, మే 29 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో ఖ్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ఖ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారు లంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిరక్ష ్యంగా వ్యవహరిం చిన అధికారులపై క్రమశిక్ష ణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబా టులో ఉండాలని సూచించారు. గంజా యి వంటి మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజా యిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అనుమానితులకు గంజాయి రాపిడ్ కిట్‌ల ద్వారా పరీక్షలు నిర్వహిం చాలని దానిలో పాజిటివ్ వచ్చినట్ల యితే చర్యలు తీసుకోవాల్సిం దిగా సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. సైబర్ నేరాల్లో నగదును కోల్పోయిన భాధితులు ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించ ారు. డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధి కారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపు తూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూ చించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 29

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని సాయిరాం తండా సమీపంలో ఉన్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కేంద్రంలో నిల్వ చేసిన మొక్కజొన్న బస్తాలను పరిశీలించారు. గత రాత్రి కురిసిన వర్షాల కారణంగా కేంద్రంలో మొక్కజొన్న నిల్వలు తడిసాయా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న నిల్వలను, నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ఈరోజే మొత్తం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిన్న ఎన్ని లారీలు లోడింగ్ చేశారు, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో మొక్కజొన్నను గోదాములకు తరలించారు అనే వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 28 వేల బస్తాలను గోదాములకు తరలించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.